# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

03

బుధవారం

14.01.2026


## కీర్తిశేషులు ఏనుగుంద సిద్ధమ్మ జ్ఞాపకార్థం అంగన్వాడీ పిల్లలకు బ్యాగుల పంపిణీ

**నీలగిరి వార్త నారాయణఖేడ్ జనవరి 13 :**

నారాయణఖేడ్ నియోజకవర్గంలోని సిర్గాపూర్ మండలం పొట్టి పల్లి గ్రామంలో మంగళవారం నాడు గ్రామానికి చెందిన కీర్తిశేషులు ఏనుగుంద సిద్ధమ్మ మల్లారెడ్డి గారి కుటుంబ సభ్యులు ఈరోజు ఏనుగుంద సిద్ధమ్మ వర్ధంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థం ఏనుగుంది కుటుంబ సభ్యులు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రానికి వెళ్లి అక్కడి పిల్లలకు స్కూలు బ్యాగులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మా పెద్దలు ఏనుగుంద సిద్ధమ్మ మల్లారెడ్డి గారు తమ జీవితంలో పసిపిల్లల నుండి వృద్ధుల వరకు ఎన్నో సేవలు చేశారని ఇప్పటికీ అందరూ వారిని మదిలో ఉంచుకున్నారని వారు చూపిన మార్గమే మాకు శ్రీరామ రక్ష అని అం అన్నారు ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో పాటుఅంగన్వాడి కార్యకర్త కవిత గ్రామ సర్పంచ్ తుక్కమ్మ గ్రామ పెద్దలు పోషకులు పాల్గొన్నారు.




## శివరావు శెట్కర్ సేవలు చిరస్మరణీయం

**నీలగిరి వార్త నారాయణఖేడ్ జనవరి 13 :**

కీర్తి శేషులు స్వసంత్ర సమర యోధుడు నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే దివంగత నేత శివరావు శెట్కర్ సేవలు చిరస్మరణీయమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి. సంజీవ రెడ్డి అన్నారు. మంగళ వారం కమలాపూర్ శివారులో శివరావు శెట్కర్ 30 వ వర్ధంతి కార్యక్రమం జరిగింది ఆయన సమాధి వద్ద పూల మాలలు వేసి నివాళాలు అర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నారాయణఖేడ్ నియోజక వర్గానికి ఎంతో అభివృద్ధి చేశారని ఆయన గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు , జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కర్, నగేష్ శెట్కర్, నారాయణఖేడ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## భక్త మార్కండేయ ఆలయంలో ప్రత్యేక పూజలు

**నీలగిరి వార్త నారాయణఖేడ్ జనవరి 13:**

నారాయణఖేడ్ పట్టణ శివారులోని శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో మకర సంక్రాంతి పురస్కరించుకొని మంగళవారం సాయంత్రం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ సతీమణి ఉమాదేవి షెట్కార్, సంగీత షెట్కార్, ప్రభావతి షెట్కార్, పద్మశాలి మహిళా విభాగం సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక హారతి కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం వారు మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో చక్కటి మార్కండేయ, చంద్ర మౌళీశ్వరుని ఆలయం నిర్మించారని ఆలయ సభ్యులను కొనియాడారు.అనంతరం ఉమాదేవి షెట్కార్,సంగీత షెట్కార్,ప్రభావతి షెట్కార్ లను,ఆలయ కమిటీ సభ్యులు శాలువా మెమెంటుతో సన్మానించారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు,ఆలయ కమిటీ సభ్యులు, బాధ్యులు పాల్గొన్నారు.



## ఘనంగా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిక్కుళ్ల శివప్రసాద్ జన్మదిన వేడుకలు

**ఎల్బీ నగర్ నీలగిరి వార్త (జనవరి13)**

రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సరూర్‌నగర్ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ చిక్కుళ్ల శివప్రసాద్ జన్మదిన వేడుకలు మంగళవారం ఆయన నివాసంలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు భాస్కర్, హరీష్,జావీద్,రవి శ్రీకాంత్, వెంకట్,సతీష్, పాల్గొని శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మరియు అభిమానులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని చిక్కుళ్ల శివప్రసాద్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.





## తెలంగాణ రేవంత్ రెడ్డికి అష్టకష్టాలు పాపం

# ఒక్క సెలవూ తీసుకోలేదట?

- రాష్ట్ర బాధ్యతలు ఒత్తిడి మధ్య ఆయన అలుపెరగని కృషి
- ఉద్యోగుల్లో తనను ఇష్టపడనివారు చాలామంది ఉండవచ్చు.
- ఉద్యోగులుజమచేసినసొమ్ముకు ప్రభుత్వంకాపలాదారుమాత్రమే!



**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**

తెలంగాణ ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి తన పదవి చేపట్టినప్పటి నుంచి ఒక్క సెలవు కూడా తీసుకోలేదని వెల్లడించారు. ప్రతి రోజు సెలవు తీసుకుందామని ముందురోజు అనుకుంటానని ఏదో పని వచ్చి ఆ ప్రయత్నం ఫలించట్లేదని ఆయన తెలిపారు.

**రాష్ట్ర బాధ్యతలు ఒత్తిడి మధ్య ఆయన అలుపెరగని కృషి**

రాష్ట్ర బాధ్యతలు ఒత్తిడి మధ్య ఆయన అలుపెరగని కృషి చేస్తున్నారు. ఆర్థిక సవాళ్లు మధ్య రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ఆయన అహర్నిశలు పనిచేస్తున్నారు. గత మూడు నెలల్లో ఆయన 18 గంటలు పనిచేస్తున్నారని అధికార వర్గాలు తెలుపుతున్నాయి.

**ఉద్యోగుల్లో తనను ఇష్టపడనివారు చాలామంది ఉండవచ్చు**

ఉద్యోగులలో తనను ఇష్టపడనివారు చాలామంది ఉండవచ్చని ఆయన స్వయంగా చెప్పారు. రాష్ట్ర ఆర్థిక స్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. ఆయన పని శైలి బ్యూరోక్రసీలో మార్పులు తెచ్చింది. ఉద్యోగులు విహార యాత్రలు రద్దు చేసుకుని పని చేస్తున్నారు. రేవంత్ పాలన రాష్ట్రాన్ని సరైన దిశలో తీసుకువెళ్తుందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**ఉద్యోగులుజమచేసినసొమ్ముకు ప్రభుత్వంకాపలాదారుమాత్రమే**

రేవంత్ రెడ్డి ఉద్యోగుల సంక్షేమానికి ప్రత్యేకశ్రద్ధ చూపుతున్నారు. ఆయన వచ్చాక ఉద్యోగుల జీతాలు ఎలా వస్తున్నాయో గమనించాలని సూచించారు. సంక్రాంతి సందర్భంగా డీఏ దస్త్రాలపై సంతకం చేసి బకాయిలు చెల్లించారు. ప్రతి ఉద్యోగికి కోటి రూపాయల బీమా పథకం అమలు చేస్తామని ప్రకటించారు.ఉద్యోగులు జమ చేసిన సొమ్ముకు ప్రభుత్వం కాపలాదారు మాత్రమేనని ఆయన చెప్పారు. ఆర్థిక సమస్యల మధ్య కూడా ఉద్యోగుల హక్కులు కాపాడుతున్నారు. గత ప్రభుత్వం వదిలిన బకాయిలు చెల్లించడానికి చర్యలు చేపట్టారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడానికి సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ చర్యలు ఉద్యోగులలో నమ్మకాన్ని పెంచాయి. రేవంత్ పాలన ఉద్యోగుల సంక్షేమానికి దోహదపడుతుంది.

## తెలంగాణలో జిల్లాలు కాబోయే

# నియోజకవర్గాలు దాదాపు ఖాయం

- జిల్లాలు, మండలాల పునర్విభజనపై సీఎం రేవంత్ స్పష్టమైన ప్రకటన
- పునర్విభజనపై కొనసాగుతున్న ఊహాగానాలకు తెర.
- కనిష్టంగా 17 జిల్లాల నుంచి గరిష్ఠం గా 20 జిల్లాల వరుకు ఏర్పాటు
- ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ్డ తర్వాత 2017లో నూతన జిల్లాలఏర్పాటు

**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**

రాష్ట్రంలో జిల్లాలు, మండలాల పునర్విభజనపై సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన ప్రకటన చేశారు. దీంతో ఇన్నాళ్లుగా కొనసాగుతున్న ఊహాగానాలకు తెరపడింది. జిల్లాలు, మండలాల పునర్విభజన ఖాయమని స్పష్టమైంది. జిల్లాలు, మండలాలు, డివిజన్ల పునర్విభజనకు జ్యుడీషియల్ కమిషన్‌ను ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. గతంలో అశాస్త్రీయంగా జరిగిన జిల్లాలు, మండలాల ఏర్పాటుపై ఉద్యోగులు, అధికారులు, తెలంగాణ వాదుల నుంచి సైతం అసంతృప్తి వ్యక్తమైంది. ఒక్కో జిల్లాను ఒక్కో తీరుగా ఏర్పాటు చేయడం, ఒక అసెంబ్లీ నియోజకవర్గం రెండు, మూడు జిల్లాల్లో ఉండటం లాంటి వాటిపై తీవ్ర స్థాయిలో విమర్శలు వ్యక్తమయ్యాయి. గతంలో ఆర్డీవో స్థాయిలో ఉన్న రెవెన్యూ డివిజన్‌లను సైతం జిల్లాలుగా ఏర్పాటు చేశారని అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. దీనిని పరిశీలించిన ప్రభుత్వం ఒకఫార్మాట్‌లోపునర్విభజన చేపట్టాలని భావిస్తున్నది.

**కనిష్టంగా 17 జిల్లాల నుంచి గరిష్ఠంగా 20 జిల్లాల వరుకు ఏర్పాటు**

రాష్ట్రంలో జిల్లాల పునర్విభజనలో భాగంగా ఒక్కో లోక్‌సభ ప్రాతిపదికన జిల్లాను ఏర్పాటు చేయాలని సర్కారు ఆలోచన చేస్తున్నట్టు సమాచారం. ఇదే ప్రాతిపదికన చేపడితే రాజకీయంగాను ఎలాంటి విమర్శలు, ఒత్తిళ్లు రావని భావిస్తున్నది. అదే సమయంలో చిన్న, పెద్ద జిల్లాలు అనే విమర్శలు, ఆరోపణలకు సైతం ఆస్కారం ఉండదని ఒక అంచనాకు వచ్చినట్టు తెలిసింది. జిల్లాల పునర్విభజనను రాజకీయంగా వాడుకోవాలని ప్రతిపక్షం చూస్తున్నదని ఇప్పటికే ప్రభుత్వంగ్రహించింది. లోక్‌సభ ప్రాతిపదికన జిల్లాలను ఏర్పాటు చేసి వాటికి చెక్ పెట్టాలని ఆలోచిస్తున్నది. జిల్లాలను ఇలా ఏర్పాటు చేస్తే ఎలాంటి కక్ష సాధింపులు, ఒక ప్రాంతాన్ని, ప్రతిపక్ష నాయకులు ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలను తీసివేయడం లాంటి విమర్శలకు ఆస్కారం ఉండదనే అంచనాకు వచ్చినట్టు తెలిసింది. పక్క రాష్ట్రమైన ఏపీలోనూ ఇదే ప్రాతిపదికన జిల్లాల పునర్వభజన చేశారు. భౌగోళకంగా పెద్దగా ఉన్న జిల్లాలను విభజించి అదనంగా ఏర్పాటు చేశారు. ఫలితంగా అక్కడ ఎలాంటి విమర్శలు లేవు. తెలంగాణలోనూ అదే విధానాన్ని అమలు చేయడం ద్వారా ప్రజలు, రాజకీయ నాయకులు, అధికారులు ఇలా అందరి నుంచి ప్రభుత్వానికి మద్దతు లభించే అవకాశం ఉందని సమాచారం. ఈ విధానంలో జిల్లాలు అటు చిన్నవిగా కాకుండా ఇటు మరీ పెద్దవిగా కాకుండా ఉంటాయని ప్రభుత్వ పెద్దలు అంచనా వేశారు. కనిష్టంగా 17 జిల్లాల నుంచి గరిష్ఠంగా 20 వరకు జిల్లాలు ఏర్పాటయ్యే అవకాశం ఉందని భావిస్తున్నారు. మహబూబాబాద్ లోక్‌సభ సెగ్మెంట్ భౌగోళికంగా చాలా పెద్దది. ములుగు, నర్సంపేట, డోర్నకల్, పినపాక, ఇల్లందు, భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గాలు ఇందులో ఉన్నాయి. అదే విధంగా ఆదిలాబాద్‌జిల్లా భాగోళికంగా పెద్దది. మల్కాజ్‌గిరి లోక్‌సభ సెగ్మెంట్ భౌగోళికంగా చిన్నదే అయినా జనాభా మాత్రం చాలా ఎక్కువ. ఇలా ఒకటి, రెండు నియోజకవర్గాల్లో, జిల్లాల్లో మార్పులు, చేర్పులు ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. ఇవి మినహా లోక్‌సభ నియోజకవర్గాల వారిగానే కొత్త జిల్లాలు ఏర్పాటు అవుతాయని సమాచారం. చిన్న రాష్ట్రంగా ఉన్న తెలంగాణలో ఏకంగా 33 జిల్లాలు ఏర్పాటు చేయడంపై దాదాపుగా అన్ని వర్గాలు నుంచి విమర్శలు వ్యక్తం అయ్యాయి. ఇంత చిన్న జిల్లాలకు అధికారులకు పూర్తి స్థాయిలో పని లేకుండా పోయిందనే విమర్శలు వచ్చాయి. మరోవైపు 33 జిల్లాలు ఏర్పాటు కావడంతో ఐఏఎస్, ఐపీఎస్‌అధికారుల కొరత ఏర్పడింది. దీంతో జూనియర్‌ఐఏఎస్‌లు సర్వీసులో చేరిన నాలుగైదు సంవత్సరాల్లోనే, పరిపాలనపై పూర్తి స్థాయిలో పట్టురాక ముందే కలెక్టర్లుగా బాధ్యతలు స్వీకరించారు.






దీంతో పరిపాలనపై ప్రభావం పడిందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత 2017లో నూతన జిల్లాలఏర్పాటు**

ఉమ్మడి రాష్ట్రంలో 10 జిల్లాలుగా ఉన్న తెలంగాణ.. ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత నాటి సీఎం కేసీఆర్ 2017 దసరా నాడు కొత్త జిల్లాలను ఏర్పాటు చేశారు. ఈ నిర్ణయాన్ని ఎవరూ వ్యతిరేకించకపోయినా ఇంత పెద్ద సంఖ్యలో జిల్లాలు ఏర్పాటు చేయడాన్ని అందరూ తప్పుపట్టారు. వన పర్తి, గద్వాల, జనగామ, సిరిసిల్ల, మెదక్, ములుగు, నారాయణపేట్‌చిన్న జిల్లాలుగా ఏర్పాటయ్యాయి. వరంగల్‌లాంటి చారిత్రక నేపథ్యం ఉన్న జిల్లాను ఏకంగా 6 జిల్లాలుగా విభజించారు. దానితో పాటుగా వరంగల్ నగరాన్ని రెండు విభజించి వరంగల్, హన్మకొండ అంటూ కొత్త జిల్లాలను ఏర్పాటు చేశారు. వీటన్నింటిపై తీవ్ర స్థాయిలో విమర్శలు వ్యక్తమయ్యాయి. సీఎం రేవంత్ నియోజకవర్గం కొడంగల్ సహా మంత్రి పొన్నం ప్రాతినిధ్యం వహిస్తున్న హుస్నాబాద్‌తో పాటు పాలకుర్తి, నర్సాపూర్, దేవరకద్ర, జనగామ, గజ్వేల్, హుజూరాబాద్, భూపాలపల్లి, పరకాల, ఆందోల్, ములుగు, మంథని, ఇలా అనేక నియోజకవర్గాలు రెండు మూడు జిల్లాల్లో ఉన్నాయి.

**సుప్రీంకోర్టు లేదా హైకోర్టు రిటైర్డ్‌జడ్జి నేతృత్వంలో జ్యుడీషియల్ కమిషన్**

జిల్లాల పునర్విభజనపై సుప్రీంకోర్టు లేదా హైకోర్టు రిటైర్డ్‌జడ్జి నేతృత్వంలో జ్యుడీషియల్‌కమిషన్‌ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో మాజీ ఐఏఎస్‌అధికారులు, రెవెన్యూ, పంచాయతీ




రాజ్‌అధికారులు ఉండనున్నారు. జిల్లాల పునర్విభజనను ఏ విధంగా చేయాలి? అందుకు సంబంధించిన మార్గదర్శకాలు, విధి విధానాలపై అసెంబ్లీ బడ్జెట్‌సమావేశాల్లో చర్చిస్తారు. ఆయా పార్టీలు వ్యక్తం చేసే అభిప్రాయాలు, ఆలోచనలు, సూచనలకు అనుగుణంగా మార్గదర్శకాలు జారీ చేస్తారు. అనంతరం కమిషన్‌అన్ని జిల్లాల్లో పర్యటిస్తుంది. అక్కడి జిల్లా కలెక్టర్, అధికార యంత్రాంగంతో సమావేశమవుతుంది. అక్కడ అవసరమైన అధికారిక సమాచారాన్ని సేకరిస్తుంది. అనంతరం ప్రజలు, రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు, మేధావులు, ఇతరుల నుంచి అభిప్రాయాలు, సూచనలు, వినతులు స్వీకరిస్తుంది. అనంతరం వాటన్నింటినీ క్రోడీకరించి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తుంది. అనంతరం ఆ నివేదికను కేబినెట్‌లో ప్రభుత్వం చర్చించి ఆమోదిస్తుంది. అవసరమైతే ఆ నివేదికను సైతం అసెంబ్లీలో ప్రవేశపెట్టి సభ్యులతో చర్చించి జిల్లాల పునర్విభజనపై సర్కారు తుది నిర్ణయం తీసుకోనున్నది. డిసెంబర్ చివరి నాటికి ఈ ప్రక్రియ పూర్తవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

# మేడారం పునరుద్ధరణ’పై ఎందుకీ వివాదం!?సమగ్ర పరిశీలనఅవశ్యకత

- పునరుద్ధరణఅంటే పలు విశ్వాసాలు కోట్లాది మంది సెంటిమెంట్లపై ఆధారం
- ప్రతిష్ఠాత్మకంగా పునరుద్ధరణ పనులు చేపట్టిన ప్రభుత్వం - ప్రభుత్వం, ప్రజాప్రతినిధుల తీరులో వెలువడుతున్న అస్పష్టత?- స్పష్టమైన విధానప్రకటన లేకపోవడమే ప్రధాన కారణం- ఆదివాసీ సాంస్కృతిక పునర్జీవనానికి అడ్డెవరు?
- అన్నింటికీ సమాధానం చెప్పాల్సింది సర్కారే!- వివాదాలకు కారణాలని భావించిన అభిప్రాయాల్ని కొట్టిపారేయలేనిస్థితి? - సమ్మక్క సారలమ్మ గద్దెలనిర్మాణంలో వివాదవుతున్న ప్రధాన అంశాలనేకం?
- నిర్మాణ పరిశీలనలో పరిశోధకుల నుండి వెల్లువెత్తుతున్న సందేహాలు- సర్కారు గుర్తించినా అమలుపర్చటం లో లోపంతోనే నిర్మాణం?- శాశ్వత నిర్మాణ ఆలోచనల ఫలితమే పునరుద్ధరణ కు ప్రాతిపదిక
- గతంలోనిప్రాకారంస్థానంలో రాతి కట్టడాల నిర్మాణం దిశగా మార్పు - రాతికట్టడంపైచెక్కింది తిరుమల వెంకన్ననామంకాదు. పరిశోధకులు- ప్రశ్నించే వారిది తప్పనుకుట్లయితే - సమాధానమే సరైన మార్గం
- పారదర్శక ప్రకటనలకు విమర్శలకు ఆధారాల అన్వేషణ ముఖ్యం
- సీఎం రేవంత్ రెడ్డి చే ఈ నెల 19న ప్రారంభోత్సవానికీ సిద్ధం







(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

ఈ పునరుద్ధరణ పనులపై కొందరు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్న మాట వాస్తవం ఇందులో కొందరు వ్యక్తం చేసే భిన్నాభిప్రాయాలు నిజాయతీతో కూడుకుని ఉన్నాయి. మరి కొందరు ఈ పునరుద్ధరణను వివాదాస్పదం చేస్తున్నారనే ఆరోపణలూ ఉన్నాయి. తమ తమ రాజకీయ లాభాపేక్షతో కొందరు ఈ ప్రయత్నం చేస్తే చేయవచ్చేమో! కానీ ఈ వివాదాలకు ఇవే కారణలని భావించి, వ్యక్తమవుతున్న అభిప్రాయాలను కొట్టిపారేయడం మాత్రం సముచితమైంది కాదు

## ప్రతిష్ఠాత్మకంగా పునరుద్ధరణ పనులు చేపట్టిన ప్రభుత్వం

సమ్మక్క సారలమ్మల మహాజాతర నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా పునరుద్ధరణ పనులు చేపట్టింది. అయితే ఇవెందుకు వివాదాస్పదమవుతున్నాయి?ఈ పునరుద్ధరణ పనుల్లో అనేక సందేహాలు, ప్రశ్నలు ఎందుకు వస్తున్నాయి?ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార, వ్యవహారాలు, పూజా విధానం, ఆధ్యాత్మిక చింతన, జీవన విధానం, వారి గొట్టు, గోత్రాలకు.. స్థూలంగా కోయల చారిత్రక వారసత్వ పునర్జీవనానికి ప్రతీకగా పునరుద్ధరిస్తున్న ఈ పనులను ఉద్దేశ్యపూర్వకంగా వివాదం చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఈ విమర్శల్లో పాక్షికంగా నిజమున్నప్పటికీ ఈ పరిస్థితి ఉత్పన్నమవడానికి కారణమెవరు?అన్నింటా ఆధిపత్య సంస్కృతి తన పట్టును బిగిస్తున్న ఈ ఆధునిక కాలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాహసోపేతంగా మేడారం పునరుద్ధరణ పనులు చేపట్టింది. గత ప్రభుత్వాలకు భిన్నంగా ఎంతో ఉదార స్వభావంతో, విశాల భావనతో ఆదివాసీ సంస్కృతికి, ముఖ్యంగా కోయల వారసత్వ సంపదకు ప్రతీకగా ఈ పనులను తీర్చిదిద్దేందుకు సంకల్పించడం సాధారణ అంశం కాదు.

## వివాదాలకు కారణాలని భావించిన అభిప్రాయాల్ని కొట్టిపారేయలేనిస్థితి?

ఈ పనురుద్ధరణ పనులపై కొందరు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్న మాట వాస్తం. ఇందులో కొందరు వ్యక్తం చేసే భిన్నాభిప్రాయాలు నిజాయతీతో కూడుకుని ఉన్నాయి. మరి కొందరు ఈ పునరుద్ధరణను వివాదాస్పదం చేస్తున్నారనే ఆరోపణలూ ఉన్నాయి. తమ తమ రాజకీయ లాభాపేక్షతో కొందరు ఈ ప్రయత్నం చేస్తే చేయవచ్చేమో! కానీ ఈ వివాదాలకు ఇవే కారణలని భావించి, వ్యక్తమవుతున్న అభిప్రాయాలను కొట్టిపారేయడం మాత్రం సముచితమైంది కాదు.ఎవరు ఏ ఉద్దేశంతో ఇంకా సూటిగా చెప్పాలంటే కొందరు కుట్రపూరిత ఆలోచనతో వివాదం సృష్టిస్తున్నారనుకున్నా మరి కొందరు వ్యక్తం చేస్తున్న అనుమానాల్లో కొంత వాస్తముందని భావించినా ఇంకొందరి ప్రశ్నలకు సముచితమైన సమాధానం అవసరమేనన్న అభిప్రాయం కలిగినా.. వీటన్నింటికి సరైన సమాధానం చెప్పాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన్నే ఉంది.ఈ పనిని సక్రమంగా, సరైన పద్ధతిలో అవసరమైన రీతిలో అమలు చేయకపోవడం వల్ల ప్రభుత్వం, ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి.. ఎంత విశాల ప్రాతిపదికన ఈ పనులకు అనుమతినిచ్చారో! అంతే విశాలత్వంలో తాము అమలు చేస్తున్న విధానాన్ని పారదర్శకంగా ప్రజల ముందు ప్రదర్శించాల్సింది. మరీ ముఖ్యంగా కొనసాగుతున్న పునరుద్ధరణపై తాము నిర్దేశించుకున్న పనికి ఆధారాలను ప్రదర్శిస్తే ఇలాంటి కాంట్రవర్సీకి అవకాశం లభించేదే కాదు. ఇక్కడే సర్కారు పప్పులో కాలేసింది. ఫలితంగా అనవసర విమర్శలకు, అవసరమైన అనుమానాలకు సరైన నివృత్తి లభించలేదు. పైగా సమస్య పెద్దగా మారి చర్చనీయాంశమవుతోంది. దీంతో సర్కారు విశాల దృక్పథం, మంచి ఆలోచనతో చేపట్టిన మేడారం పునరుద్ధరణ పనుల నుంచి ఆశించిన స్థాయిలో ఫలితాన్ని పూర్తిగా పొందలేకపోతున్నది.

## సమ్మక్క సారలమ్మ గద్దెల నిర్మాణంలో వివాదవుతున్న ప్రధాన అంశాలనేకం?

తెలంగాణ ప్రభుత్వం దాదాపు రూ. 251 కోట్ల వ్యయంతో ఈసారి మేడారం జాతర నిర్వహిస్తోంది. ఇందులో దాదాపు 101 కోట్లు మేడారం గద్దెల ప్రాంగణం పునరుద్ధరణ కోసం ఖర్చు చేస్తున్నట్లు తాజాగా ప్రకటించారు.ఈ పునరుద్ధరణలో వివాదమవుతున్న లేదా ప్రశ్నిస్తున్న లేదా అనుమానం వ్యక్తంచేస్తున్న ముఖ్యాంశాలు

## నిర్మాణ పరిశీలనలో పరిశోధకుల నుండి వెల్లువెత్తుతున్న సందేహాలు

మొదటిదిమేడారంలోని గద్దెల ప్రాంగణంలో శాశ్వత కట్టడాల నిర్మాణం.. అంటే రాతి ప్రాకార నిర్మాణం చేపట్టడం సరైందేనా? సహజ సిద్ధంగా ఉండే వాటిచుట్టూ కొత్తగా శాశ్వత నిర్మాణాలు చేపట్టడం సరైందేనా?రెండోదివనదేవతల గద్దెల చుట్టూ శాశ్వత నిర్మాణాలు అంటే రాతి కట్టడాలు కట్టడం సరైందేనా?మూడోదిగతంలో ఉన్నట్లు కాకుండా గద్దెల స్థలాలు మార్చడం సరైందేనా? అంటే సమ్మక్క, సారలమ్మ గద్దెలను మార్చనప్పటికీ పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెలను మార్చి ఒకే వరుసలో నిర్మించడం సరైందేనా?నాలుగుగద్దెల ప్రాంగణంలో నిర్మించిన రాతి స్తంభాలు, ప్రాకారం, పెద్ద రాతి ద్వారాలకు ఉపయోగించిన రాతి స్తంభాలపై ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు, చరిత్రకు సంబంధించివని ప్రకటిస్తూ చెక్కిన 7వేల బొమ్మలు ఆదివాసీలకు సంబంధించినవేనా?ఐదవదిఆదివాసీ సంస్కృతిపై బ్రాహ్మణీయ ఆధిపత్యమంటూ చెక్కిన బొమ్మల్లో శివలింగం, మూడు నామాలు, శంకుపై అనుమానాలు వ్యక్తం చేయడం ఒక అంశమైతే దీనికి భిన్నంగా చెక్కిన స్వస్తిక్ గుర్తు హిందూస్వస్తిక్ తరహాలో లేదనే అభ్యంతరం మరొకటి. ఆరవది ప్రధానంగా వనదేవతలు కొలువైన మేడారానికి ఉండే ప్రత్యేకతకు ఏమన్నా భంగం వాటిల్లుతున్నదా? ఏడవదిపునరుద్ధరణ నిర్మాణాల తీరుకు, చేపట్టిన పనులకు, చెక్కిన బొమ్మలకు ఆధారాలేంటి? వాటి చారిత్రక నేపథ్యం ఏంటి?

## సర్కారు గుర్తించినా అమలుపర్చటం లో లోపంతోనే నిర్మాణం

వనదేవతలుగా కీర్తించబడుతున్న సమ్మక్క, సారలమ్మల పూర్వీకులైన.. అణగారిన కోయ తెగకు సంబంధించిన చారిత్రక, వారసత్వ, సాంస్కృతిక, సంప్రదాయ చరిత్ర భద్రంగా బంగారు అక్షరాల మధ్య భద్రపరిచి ఉంటే ఈ సమస్య ఉత్పన్నమయ్యేదే కాదు. వారి చరిత్ర రాసిపెట్టి, మంచి బైండింగ్ చేసిన పుస్తకంగా లభిస్తే ప్రస్తుత వివాదాలకు హేతువుగా మారేదికాదు. ఇక్కడే అసలైన సమస్య ఉంది.

## పునరుద్ధరణఅంటే పలు విశ్వాసాలు కోట్లాది మంది సెంటిమెంట్లపై ఆధారం

మంచి ప్రయత్నం చేస్తున్నపుడు అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటున్నప్పటికీ వాటిని ప్రదర్శించడంలో జరిగిన లోపమే ముఖ్యకారణంగా భావించాల్సి వస్తోంది. ఎందుకంటే మేడారం గద్దెల ప్రాంగణం పునరుద్ధరణ అంటే అనేక విశ్వాసాలు, సంప్రదాయాలు, వారసత్వానికి సంబంధించి కోట్లాది మంది సెంటిమెంట్లకు సంబంధించిన అంశం. ఇదే ఇక్కడ అత్యంత ప్రధానమైంది. అందుకే ఈ పనిని చేపట్టాలంటే ధైర్యమే కాదు పనికి పూనుకోవడం కత్తిమీద సాములాంటిదే. ఈ అంశాన్ని ప్రభుత్వం గుర్తించినప్పటికీ దాన్ని అమలు చేయడంలో జరిగిన విధానపరమైన లోపమే తాజా వివాదాలకు కారణంగా భావించాల్సి వస్తోంది. తాము చేపట్టిన కార్యక్రమంలో చిత్తశుద్ధిని నిరూపించుకునే పద్ధతిని అనుసరించకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా ఈ లోపాన్ని సరిదిద్దాల్సి ఉన్నది. బహిరంగంగా లేదా అవసరమైన చోట ఆ చారిత్రకత లేదా తమ వద్ద అందుబాటులో ఉన్న ఆధారాలను ప్రదర్శిస్తే ఈ చర్చకు ముగింపు పలకడమే కాదు.. చేపట్టే పనులపట్ల విశ్వసనీయతతో పాటు చరిత్రను మరో మెట్టెక్కించే అవకాశం లభిస్తుంది. ఆగ్రహావేశాలతోనో, అనవరసమైన ఆరోపణలు, విమర్శలతోనో దాడి, ప్రతిదాడులు చేయడం వల్ల నష్టమే తప్ప ముందడుగు ఉండదనే అంశం ఇక్కడ ప్రధానమైంది.

## శాశ్వత నిర్మాణ ఆలోచనల ఫలితమే పునరుద్ధరణ కు ప్రాతిపదిక

మేడారం జాతర గతంలోనూ, ఇప్పుడు కూడా అధికారికంగా వారం రోజుల జాతరే. ఎందుకంటే గద్దెల ప్రాంగణంలో వనదేవతలు కొలువు తీరేది ఈ వారం రోజులు మాత్రమే. కొన్నేండ్ల క్రితం వరకు ఈ వారం రోజులు మాత్రమే జాతర జరిగేది. లక్షల మంది భక్తులు తరలివచ్చేవారు. ఆ తర్వాత ఎలాంటి సందడీ ఉండేది కాదు. కానీ అందుబాటులోకి వచ్చిన ఆధునిక రవాణా సౌకర్యాలు, గిరిజనులతోపాటు గిరిజనేతరుల్లోనూ మేడారం వనదేవతలపై విశ్వాసం పెరగడంతో జాతర సమయంలోనే కాకుండా ఇతర సమయాల్లోనూ మేడారాన్ని సందర్శిస్తున్నారు. దీంతో జాతరకు నెల రోజుల ముందుగానే రద్దీ పెరుగుతోంది. గత కొన్నేండ్లుగా ఏడాది పొడవునా మేడారాన్ని సందర్శించి మొక్కులు సమర్పిస్తున్నవారూ కనిపిస్తున్నారు. గతంలో జాతర సమయంలోనే ఇక్కడ వసతులు కల్పించే వారు. కానీ, ఇటీవల నిత్యం భక్తుల సందర్శన పెరగడంతో మేడారంలో శాశ్వత వసతులు కల్పించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

## గతంలోనిప్రాకారంస్థానంలో రాతి కట్టడాల నిర్మాణం దిశగా మార్పు

కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క ప్రోద్భలంతో మేడారంలో మాస్టర్ ప్లాన్ అమలుకు సిద్ధమయ్యారు. రేవంత్ రెడ్డికి కూడా మేడారం సెంటిమెంట్ అన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో శాశ్వత వసతులతో పాటు భక్తులు సులువుగా సందర్శించే విధంగా గద్దెల ప్రాంగణంలో మార్పులకు శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో గతంలోని ప్రాకారం స్థానంలో శాశ్వత నిర్మాణం వైపు అవికాస్తా రాతికట్టడాల నిర్మాణం దిశగా మారాయి.పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెల మార్పు నాలుగు గద్దెల చుట్టూరా రాతి స్థంభాల నిర్మాణం పాత ఫెన్సింగ్, గోడ స్థానంలో రాతి ప్రాకారం భారీ రాతి ద్వారాల నిర్మాణం కొత్తగా ప్రణాళికలోకి వచ్చాయి. ఎలాగూ రాతి నిర్మాణాలు చేస్తున్నారు కాబట్టి వాటిపై ఆదివాసీల అంటే సమ్మక్క, సారలమ్మల వారసత్వంగా ప్రాతినిధ్యం వహిస్తున్న కోయల చారిత్రిక, ఆధ్యాత్మిక, జీవన విధానాన్ని చాటిచెప్పే బొమ్మలు చెక్కేందుకు నిర్ణయించారు.





## సీఎం రేవంత్ రెడ్డి చే ఈ నెల 19న ప్రారంభోత్సవానికీ సిద్ధం

ఈ ప్రణాళిక అమలు కోసం ముందస్తు కసరత్తు బాగానే చేపట్టారు. పూర్తి సెంటిమెంట్, సంప్రదాయంతో కూడుకున్న అంశం కాబట్టి అనేక సమావేశాల అనంతరం తుది ప్రణాళిక రూపొందించారు. ఈ అంశంలో ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకున్నది. ముఖ్యంగా జాతర పూజారులు, కోయ పెద్దల అభిప్రాయాలు, విశ్వాసాలకే తొలి ప్రాధాన్యం ఇవ్వడంతో ప్రాజెక్టు పట్టాలెక్కింది. ఆదివాసీ బిడ్డ సీతక్క మంత్రిగా ఉండటం ఈ ప్రాజెక్టుకు కలిసొచ్చిన అంశం. ప్రస్తుతం సాగుతున్న పనుల పూర్తికి ప్రభుత్వం వంద రోజుల టార్గెట్ పెట్టుకున్నది. సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ నెల 19న ప్రారంభోత్సవానికీ సిద్ధమవుతున్నారు.

## పారదర్శక ప్రకటనలకు విమర్శలకు ఆధారాలు కూడా ముఖ్యం

మేడారం పునరుద్ధరణ పనులపై సందేహాలు వ్యక్తం చేస్తున్నవారిలో నిజాయతీతో కూడుకున్నవారున్నారు. కొందరు రాజకీయ స్వార్థపరులున్నారు. ఎవరిది ఏ కారణమైనా సమాధానం చెప్పాల్సిన బాధ్యత మాత్రం తెలంగాణ సర్కారుదే. ఈ లోపం కారణంగా సమస్య తీవ్రమైంది. ఆదివాసీ పూజారులు, పెద్దల విశ్వాసాలను పరిగణలోకి తీసుకున్నామని ప్రభుత్వాధినేతలు స్పష్టం చేస్తున్నారు. నిజానికి వారి అంగీకారం ఉన్నందునే పనులు సాఫీగా సాగుతున్నాయి. కానీ, కోయల చరిత్ర, వారసత్వం, సంస్కృతి అంటూ బొమ్మలు చెక్కారు. అందులో కొన్నింటిపై సందేహాలు వ్యక్తమవుతున్న ఈ తరుణంలో.. చారిత్రక అంశాలతో ముడివడిన వీటిని సావధానంగా, వీలైతే సరైన ఆధారాలతో నివృత్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. కానీ, ఇక్కడే లోపం జరుగుతోంది. ఈ శాశ్వత నిర్మాణాలు చేపట్టడానికి ముందే ప్రభుత్వం స్పష్టమైన వివరాలతో కూడిన ‘విధాన ప్రకటన’ చేస్తే బాగుండేది. దానికి సబంధించిన అంశాలు, వీలైతే ఆధారాలు పొందుపరిస్తే సందేహాలకు సమాధానం చెప్పినట్లుండేది. వాటిని రికార్డు చేయడం వల్ల భవిష్యత్ తరాలకు సైతం ఉపయోగకరంగా ఉంటాయి.కోయల చరిత్ర, లింగం, నామాలు, స్వస్తిక్ పోలిన బొమ్మలపై అనుమానాలు వ్యక్తం చేస్తే మంత్రులు మరో పరిశోధకుడు జవాబులు చెబుతూ వచ్చారు. ప్రశ్నిస్తే సమాధానాలు చెప్పడం కాకుండా ఈ నిర్మాణాలకు ముందే ఏ అంశాల ప్రాతిపదికన,ఎవరి పరిశోధన ఫలితాల పై ఆధారపడి ఈ శాశ్వత నిర్మాణాలు, బొమ్మలు చెక్కుతున్నామనే విషయాలు తేటతెల్లం చేస్తే ఇంతగా వివాదానికి తావిచ్చే అవకాశం ఉండేది కాదు. అంతేకాదు కావాలని వివాదం చేయాలనుకునే వారికి కూడా చెక్ పెట్టేందుకు వీలుండేది. ఇది ఆదివాసీలకు సంబంధించిన అంశమే అయినప్పటికీ చారిత్రాత్మకమైన అంశాలున్నందున పారదర్శకత కూడా అంతే అవసరం

## .ప్రశ్నించే వారిది తప్పనుకుట్లయితే సమాధానమే సరైన మార్గం

మేడారం జాతరలో చెక్కిన బొమ్మలు, ఇతరత్రా వాటిని ప్రశ్నించే వారిపై.. వారిది తప్పైనప్పటికీ ఆగ్రహం వ్యక్తం చేయడం వల్ల విషయం పలుచనవుతోంది. నిజమే! చాలా సంవత్సరాల తర్వాత ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయం, కట్టుబాట్లు, జీవనవిధానం, గొట్టు, గోత్రాలను రక్షించేందుకు అవకాశం లభించి ఉండవచ్చు! ప్రకృతి సిద్ధాంతంపై ఆధారపడినందున ఆదివాసీలు స్వస్తిక్‌కు భిన్నమైన గుర్తును వినియోగించి ఉండవచ్చు. పంచభూతాల పై ఆధారపడిన జీవితం ఆదివాసీలది. కాదనలేము. ఆదివాసీ తలపతులు, వడ్డెల ఆలోచనలు, అనేక మంది రిసెర్చ్, కోయజాతి అస్థిత్వం, తాళపత్రాలు, ఐసోలేటెడ్ పూజావిధానం, కల్చర్, జీవనవిధానం, సమ్మక్క, సారలమ్మల అర్కియోలజీ ఇండిజీనల్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ కృషి ఇవన్నీ వారు చెప్పినట్లుగానే వెయ్యి ఫీల్డ్ వర్కులు, వందల వేల్పు జాతరలపై పరిశోధన చేసిన ఫలితమై ఉండొచ్చు. దీని ఫలితంగా స్వల్ప కాలంలో 7వేల బొమ్మలు వేసి ఉండొచ్చు.



## రాతికట్టడంపైచెక్కింది తిరుమల వెంకన్నానామంకాదు. పరిశోధకులు

ఇదిలా ఉండగా రాతికట్టడంపై చెక్కిన నామం తిరుమల వెంకన్న నామం కాదని, పగిడిద్దరాజు నిలువు బొట్టుగా, గొట్లల్లోని నిలువు బొట్ల ఆధారంగా రూపొందించినట్లుగా పరిశోధకులు చెబుతున్నారు.భారత దేశ చరిత్ర మొత్తమే ఆదివాసీలదని అనుకున్నప్పుడు దేశంలో పురాతన దేవాలయాలు, కట్టడాలు ఎవరివి? అక్కడి అర్కిటెక్చర్ ఎవరిదంటూ ఎదురు ప్రశ్నిస్తున్నారు. రాతి స్తంభాల పైన చెక్కిన శంఖమైనా స్వస్తిక్ అయినా శూలమైనా ముందుగా ఆదివాసీలదే అవుతోందని ప్రకటించారు. భారత దేశమే ఆదివాసీలదనే విధంగా చరిత్రను నిర్మించబోతున్నామని ప్రకటించారు. దీనిలో భాగంగానే మేడారంలో తొమ్మిది ఆర్చ్‌లు, 32 పిల్లర్లు, 64 ప్యానెళ్ళ పైన 7వేల బొమ్మలు చెక్కినట్లు వివరణలు ఇస్తున్నారు. అయినప్పటికీ ప్రశ్నించే వారికి, సందేహాలు వ్యక్తం చేస్తున్నవారికి ఇదొక్కటే సరైన సమాధానం కాదు. అవసరమైన ఆధారాలు ప్రదర్శించే విధంగా వ్యవహరిస్తే కోయచరిత్ర మరింత ద్విగుణీకృతమవుతుంది. ఎన్ని కుట్రలు చేసినా అడ్డుకుంటామని, ఆదిమ చరిత్రను, ఆదివాసీల చరిత్రను అడ్డుకునే విధంగా చేస్తే సమ్మక్క,సారలమ్మల ఆగ్రహానికి గురవుతారని శాపనార్థాలు పెట్టడం వారికి ఆత్మసంతృప్తినివ్వవచ్చేమో గానీ, మేడారం పునరుద్ధరణ ప్రణాళికలో చేపట్టిన పనులు, నిర్మాణాలు, శిల్పాలు, ఆకృతులు, బొమ్మలకు హేతువేంటిది? ఏమిటా ఆధారాలనేదే ఇక్కడ ప్రధానం. అందుకే ఇదిగో వారి చరిత్ర!! వారి వారసత్వానికి సాక్ష్యాలివిగో!! అంటూ సగర్వంగా ప్రభుత్వం ద్వారా ప్రకటించినప్పుడు మాత్రం అది సరైన, తిరుగులేని సమాధానమవుతుంది.

# ఘనంగా మానవసేవే మాధవసేవ గ్రూప్ ప్రతినిధి జన్మదిన వేడుకలు

**మల్కాజిగిరి నీలగిరి వార్త**

మల్కాజిగిరి నియోజకవర్గానికి చెందిన "మానవసేవే మాధవసేవ" గ్రూప్ ప్రతినిధి జంగాల శ్రీరామ్ యాదవ్ 53వ జన్మదిన వేడుకలను గౌతమ్‌నగర్ డివిజన్ పరిధిలోని చిన్మయ మార్గ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మానవసేవే మాధవసేవ గ్రూప్ ప్రతినిధులు, కుటుంబ సభ్యులతో పాల్గొని కేక్ కటింగ్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో గ్రూప్ అడ్మిన్ కుమ్మరి రాజు, ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ రషీద్, తుపాకుల రమేష్ , పరశురాం, అనిల్ యాదవ్, చెంగాల జయ శ్రీరామ్ యాదవ్, పవన్, జంగాల శంకర్ యాదవ్, క్రాంతి యాదవ్, మంగ, కవిత, శ్రీలత, రాధా, వసంత, జ్యోతి, మాధవి వర్ష తదితరులు పాల్గొన్నారు. సమాజ సేవలో శ్రీరామ్ యాదవ్ మరింత ముందుకు సాగాలని సభ్యులు ఆకాంక్షించారు.



# ముస్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎన్ని జిమ్మిక్కులు చేసిన బిఆర్ఎస్ గెలుపు ఖాయం

## - బిఆర్ఎస్ యువ నాయకులు

**తాండూరు,జనవరి 12 నీలగిరి వార్త:**

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎన్ని జిమ్మిక్కులు చేసిన బిఆర్ఎస్ గెలుపు ఖాయమని బిఆర్ఎస్ యువ నాయకులు బానుప్రసాద్, మహేష్, సాయికుమార్, శ్రీధర్, చెన్నారెడ్డి లు విమర్శించారు. మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ ప్రభుత్వం నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ ఇంటింటికి 200యూనిట్లు కరెంట్ ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు విద్యుత్ అధికారులతో పత్రాలు పంపిణీ చేయడం ఏమిటని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు మరిచి ఎన్నికల సమయంలో జిమ్మిక్కులు చేస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న జిమ్మిక్కులు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపు ఖాయం అన్నారు.



# కొంపల్లి డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి ని కలిసిన

## - గుబ్బల లక్ష్మీనారాయణ

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

కొంపల్లి డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి ని బి ఆర్ ఎస్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ మరియు మాజీ ప్రెసిడెంట్ ఆలూరి వెంకట శేషాచారి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. డివిజన్ లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని ఉమ్మడి సుభాష్ నగర్ డివిజన్ ను ఆదర్శవంతమైన డివిజన్ గా తీర్చిదిద్దాలని డిప్యూటీ కమిషనర్లను గుబ్బల లక్ష్మీనారాయణ కోరారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ గా ఉండే డివిజన్లు పునర్విభజనలో భాగంగా ఇప్పుడు కొంపల్లి సర్కిల్ గా ఏర్పాటు అవడంతో కొంపల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే ఎస్సార్ నాయక్ నగర్ లోజి హెచ్ ఎం సి పార్కుకు సంబంధించి సమస్యలు ఉన్నాయని అందులో ఉన్న సమస్యలు పరిష్కరించాలని ఆలూరి వెంకట శేషాచారి గారు గుబ్బల లక్ష్మీనారాయణ గారు విజ్ఞప్తి చేశారు. అలాగే పారిశుధ్య సమస్యలను పరిష్కరించాలని ఎస్సార్ నాయక్ నగర్ తో పాటు పలు బస్తీలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని కాలనీలో పర్యటించి సమస్య పరిష్కరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్ సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కిషోర్ ,గోవిందస్వామి, సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# రెండు నెలల పసికందు అమ్మివేత..!

## - అనుమానం వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేసిన అంగన్ వాడి టీచర్..!

## - కేసు నమోదు దర్యాప్తు చేస్తున్న పోలీసులు..!

**నీలగిరి వార్త ప్రతినిధిషాద్ నగర్23/01/2026**



రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలం ఉప్పరిగడ్డ గ్రామపంచాయతీ పరిధిలోని లాల్ సింగ్ తండాలో రెండు నెలల పసికందూ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పట్టణ సీఐ విజయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం లాల్ సింగ్ తండాకు చెందిన రేణుక వినోద్ కు నవంబర్ 2025 న శిశువుకు జన్మనిచ్చింది అయితే జనవరి 1వ తేది 2026 నుండి ఆ పసికందు కనిపించకపోవడంతో అనుమానం వచ్చిన అంగన్వాడి టీచర్ చింటూ షాద్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది ఇదే క్రమంలో ఐసిడిఎస్ అధికారులతో పాటు ఆపరేషన్ స్మైల్ టీం షాద్ నగర్ పోలీసులు రంగంలోకి దిగి కేసు పై ఆరా తీశారు ఇదే క్రమంలో ఇన్వాల్ నర్వ గ్రామానికి చెందిన గోవింద్ అనే వ్యక్తి నుండి మరొకరికి పసికందును అమ్మివేసినట్లు గుర్తించిన పోలీసులు పసికందు తల్లితండ్రులతో పాటు మధ్యవర్తిత్వం వహించిన గోవింద్ అనే వ్యక్తి పై చైల్డ్ ట్రాకింగ్ సెక్షన్ తో పాటు 143 బిఎన్ఎస్ యాక్ట్ ప్రకారం విచారణ చేస్తున్నట్టు తెలిపారు ఈ కేసులో ఎవరెవరి పాత్ర ఉందో వివరాలు త్వరలో తెలుస్తాయని తెలిపారు..

# గడ్డపోతారం మున్సిపాలిటీ నాయకులతో విస్తృత స్థాయి సమావేశం

## - మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ బలోపేతంపై చర్చ

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా గడ్డపోతారం మున్సిపాలిటీ బీఆర్ఎస్ నాయకులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం శంభీపూర్ లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగింది. మాజీ మంత్రి హరీశ్ రావు ఆదేశాల మేరకు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుల, బీఆర్ఎస్ పార్టీ గడ్డపోతారం మున్సిపల్ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మరియు పటాన్ చెరువు నియోజకవర్గ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ టికెట్లు పూర్తిగా సర్వే ఆధారంగా, గెలిచే అవకాశాలు ఉన్న అభ్యర్థులకే ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రతి కార్యకర్త పార్టీ నియమాలు, క్రమశిక్షణకు లోబడి పనిచేస్తూ బీఆర్ఎస్ విజయానికి కృషి చేయాలని సూచించారు. ఇటీవల పార్టీ గుర్తు లేకుండా జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారని, అదే స్ఫూర్తితో కారు గుర్తుతో జరిగే రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మరింత ఘనమైన ఫలితాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎక్కువ మంది సర్పంచులు గెలుపొందడం పార్టీ బలాన్ని స్పష్టంగా చూపిస్తోందని ఆయన తెలిపారు. అదే



క్రమంలో పార్టీ కార్యకర్తలు శక్తి వంచన లేకుండా కృషి చేసి, సమష్టిగా పనిచేస్తూ బీఆర్ఎస్ పార్టీని ఘన విజయం దిశగా నడిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిన్నారం మాజీ జడ్పీటీసీ బాల్ రెడ్డి, గడ్డపోతారం మాజీ సర్పంచ్ ప్రకాష్ చారి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, మున్సిపాలిటీకి చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని పార్టీ బలోపేతానికి కలిసికట్టుగా పనిచేస్తామని హామీ ఇచ్చారు.

# హైదరాబాద్‌లో ప్రారంభమైన నిరి9 అంతర్జాతీయ చలన చిత్రోత్సవం 2025

## - రెండు రోజుల సినిమా వేడుకలు ప్రారంభం..

**హైదరాబాద్ నీలగిరి వార్త**

సినిమా సృజనాత్మకత శక్తివంతమైన కథనం లకు సంబంధించిన రెండు రోజుల ఉత్సాహభరితమైన వేడుకకు నాంది పలుకుతూ, హైదరాబాద్‌లోని రాజ్ భవన్ సంస్కృతి ఆడిటోరియంలో నిరి9 అంతర్జాతీయ చలనచిత్రోత్సవం యొక్క మూడవ ఎడిషన్ ఈరోజు విజయవంతంగా ప్రారంభించబడింది. ఈ గొప్ప ప్రారంభోత్సవ కార్యక్రమం దేశవ్యాప్తంగా ఉన్న చలన చిత్రనిర్మాతలు, కళాకారులు, సాంస్కృతిక ప్రముఖులు, సినిమా ప్రేమికులను ఒక చోట చేర్చి, ఉత్సవానికి స్ఫూర్తిదాయకమైన స్వరాన్ని అందించింది. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రముఖ జాతీయ అవార్డు గ్రహీత, బాలీవుడ్ నటి సీమా బిశ్వాస్, తెలుగు చిత్ర దర్శకుడు ఎస్.వి.కృష్ణారెడ్డి, ప్రముఖ గాయని , సాంస్కృతిక చిహ్నం లౌమాజా,అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందిన నటి కార్లిటామౌహిని, గౌహతి హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ అజిత్ బోర్తాకూర్, తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎల్.ఎల్.ఆర్. కిషోర్ బాబు, తెలుగు, అస్సామీ చిత్ర పరిశ్రమకు చెందిన ప్రముఖ చిత్ర నిర్మాతలు, దర్శకులు, సృజనాత్మక నిపుణులు పాల్గొన్నారు. తద్వారా, ఈ ఉత్సవం ప్రారంభ దినోత్సవానికి అపారమైన గౌరవమును జోడించారు. ఈ సందర్భంగా నిరి9 అంతర్జాతీయ చలనచిత్రోత్సవం యొక్క అధికారిక సావనీర్‌ను సినిమాటోగ్రఫీ మంత్రి కె. వెంకట్ రెడ్డి వీడియో సందేశం ద్వారా విడుదల చేశారు, ఈ సావనీర్‌ను జితు రాయ్‌మేధి ఎడిట్ చేశారు. ఈ ఉత్సవాలు ఒక అద్భుతమైన సాంస్కృతిక అనుభవాలు. ప్రారంభోత్సవంలో కూచిపూడి మరియు సత్రియా నృత్య రూపాలు ప్రదర్శించబడ్డాయి, తరువాత అస్సామీ గాయని మనీషా బోర్డోలోయ్ తెలుగు, అస్సామీ భాషలలో ఆధ్యాత్మిక గీతాలు ఆలపించారు. తద్వారా వైవిధ్యానికి సంబంధించిన రెండు రోజుల చలనచిత్ర వేడుకకు నాంది పలికారు. ఈ చలనచిత్ర వేడుక భారతదేశంలోని వివిధ ప్రాంతాల నుండి విదేశాల నుండి పలు చిత్రాలను ఒకచోట చేర్చింది. తన స్వాగతోపన్యాసంలో, ఫెస్టివల్ డైరెక్టర్ డాక్టర్ జున్మని దేవి ఖౌండ్ మాట్లాడుతూ, "కథలకు స్వస్థపరిచే, ప్రశ్నించే, ఏకం చేసే శక్తి ఉంటుందనే నమ్మకంతో నిరి9 అనే వేదిక ఆవిర్భవించింది. ఈ ఉత్సవం కేవలం సినిమాల గురించి మాత్రమే కాదు, వినబడటానికి అర్హత ఉన్న స్వరాల గురించి , స్థానం అవసరమైన కథనాల గురించి" అని అన్నారు. ఈ ఉత్సవాన్ని సాధ్యం చేసిన మద్దతుదారులు, సహకారులు, కళాకారులు, భాగస్వాములందరికీ డాక్టర్ ఖౌండ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు, అదే సమయంలో ఈ సినిమా వేడుకకు హైదరాబాద్‌కు వచ్చిన ప్రముఖులు, చిత్రనిర్మాతలు, అతిథులందరినీ హృదయపూర్వకంగా స్వాగతించారు.

రెండు రోజుల పాటు, హైదరాబాద్‌లోని



ప్రసాద్ ఫిల్మ్ ల్యాబ్స్‌లో ఫీచర్ ఫిల్మ్, షార్ట్ ఫిల్మ్, షార్టర్ ఫిల్మ్ మరియు డాక్యుమెంటరీతో సహా బహుళ విభాగాలలో ఎంపిక చేయబడిన చిత్రాలు పోటీపడతాయి. మొదటి రోజు మరియు 2వ రోజు అధికారికంగా ఎంపిక చేయబడిన దహిని, జుయిఫూల్, కుహిపత్, ఘర్, ధోంగులోయి, ది ఎలిఫెంట్ హెవెన్, గోల్డ్‌థ్రెడ్, పాపా, చోరి, ఇలిష్, అబాసేషాట్, మనితాశుభవం, క్యారెక్టర్, బియాండ్ ది అన్‌ఫినిష్డ్, ది అగ్లీ గ్రీన్ ప్లానెట్, ఓమ్నిప్రెజెంట్, శేష్ చితి, పా పోటీ విభాగంలో మరియు విమర్శకుల ప్రశంసలుపొందిన చిత్రం ' కూకీ' , అంతర్జాతీయంగా ప్రశంసలు పొందిన ఫీచర్ ఫిల్మ్ ' ది వాయిస్ ఆఫ్ హింద్ రజబ్' వంటి సినిమాల వరుస ప్రదర్శనలు ఉంటాయి. ప్రపంచవ్యాప్తంగా చలనచిత్ర నిర్మాతలకు స్ఫూర్తినిచ్చేలా నగదు అవార్డులను అందించే 15 చలనచిత్రోత్స వాలలో ఈ ఉత్సవం ఒకటి. ఈ ఉత్సవంలో రూ. 4,30,000 నగదు బహుమతులు, ప్రత్యేక గుర్తింపులు , వ్యక్తిగత అవార్డులతో పాటు ప్రదానం చేస్తారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన గౌరవం, ఉత్తమ చలనచిత్రంగా డాక్టర్ జుబీన్గార్గ్ స్మారక అవార్డును ఈ ఉత్సవంలో అత్యుత్తమ చలనచిత్రానికి ప్రదానం చేస్తారు. ఈ వేడుకలో పాల్గొనే వారు, ప్రేక్షకులలో అపారమైన ఆసక్తితో, జనవరి 11న జరిగే 2వ రోజు మరింత పెద్దదిగా ఉంటుందని హామీ ఇస్తుంది. మరింత ఆకర్షణీయమైన ప్రదర్శనలు, ఇంటరాక్టివ్ సెషన్‌లు ఉంటాయి. తెలుగు అస్సామీ హిందీ చలనచిత్ర పరిశ్రమకు చెందిన ప్రముఖ కళాకారులు, దర్శకులు, నిర్మాతలతో పాటుగా తెలంగాణ ప్రభుత్వం తరపున బాధ్యత వహించే సంబంధిత ప్రభుత్వ అధికారులు పాల్గొనగా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న అవార్డుల వేడుక కూడా ఉంటుంది, ఎందుకంటే నిరి9 అంతర్జాతీయ చలనచిత్రోత్సవం అనుసంధానించే, సవాలు చేసే , పరివర్తన చెందే సినిమాను వేడుక జరుపుకోవడం కొనసాగిస్తోంది అని తెలిపారు.

# పి.ఏ.సి చైర్మన్ అరికెపూడి గాంధీచే శ్రీ శ్లోక చిట్ ఫండ్, మార్స్ డెవలపర్స్ రిసార్ట్ డైరీ ఆవిష్కరణ

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త.**

శ్రీ రామ్ నగర్ ఏ, బ్లాక్ కి చెందిన మేడిశెట్టి రాము పటేల్ మాధవి పటేల్ దంపతులకు చెందిన శ్రీ. శ్లోక చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్, మార్స్ డెవలపర్స్, మార్స్ రిసార్ట్ అండ్ పిక్ నిక్ వరల్డ్ వారి నూతన సంవత్సర డైరీ ను శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పి. ఎ. సి చైర్మన్ అరికేపూడి గాంధీ, స్థానిక కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ తో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ, శ్రీ. శ్లోక చిట్ ఫండ్, మార్స్ డెవలపర్స్ , మార్స్ రిసార్ట్ అండ్ పిక్ నిక్ వరల్డ్ సంస్థల యాజమాన్యం మేడిశెట్టి రాము మాధవి పటేల్ దంపతుల కి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ రంగంలో నిలదొక్కుకునీ మరిన్నీ శాఖలుగా విస్తరించి వినియోగదారుల మనసులు గెలుచుకొని ఆర్థికంగా సంస్థ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చాంద్ పాషా, శ్రీరామ్ నగర్ ఎ బ్లాక్ మాజీ అధ్యక్షుడు కె. శివకుమార్, నర్సింహ రెడ్డి, రాము పటేల్, మాధవరావు, ప్రసాద్ రావు, చంద్ర మౌళి, ప్రిన్సిపల్ వెంకటేశ్వర్రావు, వెంకట్ రెడ్డి, వెంకట రమణ, రంగారెడ్డి, మాధవ రెడ్డి, రెహమాన్, పాత్రుడు, బొర్రా పుల్లయ్య, మహేందర్ సింగ్, డాక్టర్ మల్లేష్, సోమయ్య, రఫీ, టీవీ నారాయణ, తిరుపతి, ఖాసీం పిరా, లక్ష్మణ్ రావు, ఎల్లారెడ్డి, ఓబుల్ రెడ్డి, వేణు, రంగ సాయి,



సింహాద్రి, శివ, ఒదేశ నారాయణ, బంగారు రెడ్డి, ఉన్ని, నాయర్, వెంకట నారాయణ, గణేష్, శ్రీ రాములు, మహిళలు మాధవి, విజయ లక్ష్మి,ఆదిలక్ష్మి, వాణి, మాయ, నారాయణమ్మ, దేవిక, వరాలు, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సహకరిస్తేనే ప్రమాదాల నివారణ

## - రోడ్డు భద్రత వారోత్సవాలలో షాద్ నగర్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ శిరీష

## - రాయికల్ లో వాహనదారులకు అవగాహన కార్యక్రమం..

**నీలగిరి వార్త ప్రతినిధిషాద్ నగర్ 13/01/2026**

క్షణకాలం నిర్లక్ష్యంతో రోడ్డు ప్రమాదాల బారిన పడి ఎంతోమంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని, వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని షాద్ నగర్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డిసిపి) శిరీష అన్నారు. ఫరూక్ నగర్ మండలం రాయికల్ గ్రామంలో రోడ్డు భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని వాహనదారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ షాద్ నగర్ ప్రాంతంలో ఇతర నేరాల కన్నా రోడ్డు ప్రమాదాల సంఖ్య అత్యధికంగా ఉందని ఆమె అన్నారు. వాహనదారులు, ప్రజలు సహకరిస్తేనే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని అన్నారు. పిల్లలు వాహనాల మీద ఇంట్లో నుంచి బయటకు వెళ్లేటప్పుడు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని తల్లిదండ్రులు వారికి సూచించాలన్నారు. వాహనదారులు రహదారుల మీద నిబంధనలకు అనుగుణంగా వాహనాలను నడపాలని సూచించారు. రాయికల్ గ్రామంలో ప్రజలకు హెల్మెట్ వాడకం, వాహనాలకు సంబంధించిన కాగితాలను దగ్గర ఉంచుకోవడం, అతివేగాన్ని నివారించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల జరిగే అనర్థాలు, రోడ్డు ప్రమాదాల వల్ల



కుటుంబాలు అనుభవిస్తున్న నరక వేదన వంటి అంశాలను తెలియజేసి ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరినట్లు ఆమె వెల్లడించారు. రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా ఈ కార్యక్రమాలను ప్రతి చోటా నిర్వహిస్తున్నట్లు ఆమె స్పష్టం చేశారు. వాహనదారులు తగిన నిబంధనలు పాటించకుంటే జరిమానాలతో పాటు, శిక్షలు కూడా ఉంటాయని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు. దీనిని గుర్తించి ప్రతి ఒక్కరు అప్రమత్తం కావాలని ఆమె కోరారు..

# శ్రీ వాసవి సేవాసమితి క్యాలండర్ ఆవిష్కరణ

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

శ్రీ వాసవి సేవా సమితి సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన ఆంగ్ల సంవత్సర క్యాలెండర్ ను సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం లో మంగళ వారం కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీ వాసవి సేవాసమితి సూర్యాపేట జిల్లా గౌరవ సలహాదారులు గోపారపు రాజు, అధ్యక్షులు బచ్చు పురుషోత్తం, ప్రధాన కార్యదర్శి దేవర శెట్టి నాగరాజు లు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా కేంద్రంలో నూతనముగా స్థాపించిన శ్రీ వాసవి సేవా సమితి ద్వారా సమాజంలోని అట్టడుగు పేద వర్గాలకు సేవలు అందించనున్నట్లు తెలిపారు. మొట్ట మొదటిసారి శ్రీ వాసవి సేవా సమితి ద్వారా సూర్యాపేటలోని పలు దేవాలయాలలో వేంచేసియున్న దేవతా మూర్తులతో రూపొందించిన క్యాలెండర్ ను భక్తులకు ఉచితంగా పంపిణీ చేస్తు న్నట్లు తెలిపారు. గతంలో శ్రీ వాసవి సేవా సమితి ద్వారా బతుకమ్మ పాటల పుస్తకం తో పాటు, భక్తి మాల పుస్తకము రూపొ ందించినట్లు తెలిపారు. త్వరలో నూతన కమిటీ ప్రమాణ స్వీకారం ఏర్పాటు చేసుకొని పలు సేవా కార్యక్రమాలు నిర్వ హించనున్నట్లు తెలిపారు. సమాజసేవ లో ఆసక్తి గల వారు సభ్యులుగా చేరవచ్చని అన్నారు. తొమ్మిది సంవత్సరముల క్రితం పూరి సురేష్ శెట్టి స్థాపించిన శ్రీ వాసవి సేవాసమితి అంచలంచెలుగా ఎదుగుతూ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి సోమ ప్రవీణ్ కుమార్ ఉపాధ్యక్షులు పోతుగంటి వెంకటేశ్వర్లు, కలకోటి నరసయ్య సహాయ కార్యదర్శులు బచ్చు శ్రీనివాస్(టిటిడి), తప్పి అనిల్ కుమార్, వీరవెల్లి విజయ్ శంకర్, మహంకాళి ప్రణీత్, వాసా చంద్రశేఖర్ కమిటీ సభ్యులు పోలా లక్ష్మీనారాయణ,కోట శివ,చల్లా శశిధర్, కొండ అనిల్, బిక్కుమల్ల సంతోష్,మిర్యాల పవన్, బెలిదే అంజయ్య,గుడిపాటి రమేష్, గోళ్ళ శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు..



# ఎన్ హెచ్ ఆర్ సి ఆధ్వర్యంలో ఐడెంటి కార్డుల పంపిణీ

**దేవరకొండ నీలగిరి వార్త**

ఎన్ హెచ్ ఆర్ సి సమాజంలోని ప్రజల హక్కుల ఉల్లంఘన పై పనిచేస్తుందని ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షులు ఆర్.బి రాథోడ్ అన్నారు. 2026 సంవత్సరానికి గాను నూతన ఐడెంటి కార్డులను మంగళవారం కొండమల్లేపల్లి ఎన్ హెచ్ ఆర్ సి కార్యాలయంలో సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పాషా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సమాజంలోని మహిళలు బాలికలు వారి హక్కులను హరించి వేస్తే ఎన్ హెచ్ ఆర్ సి న్యాపరమైన పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా జరిగిన సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్తు కార్యక్రమం ప్రకటిస్తూ ఎన్ హెచ్ ఆర్ సి బలోపేతం కోసం కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు గంజి యాదమ్మ, నల్గొండ జిల్లా అధ్యక్షుడు బండి నరేష్ తడక మల్ల బిక్షమయ్య లక్ష్మి,నల్గొండ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పెద్ది శెట్టి సత్యనారాయణ అల్తాఫ్ ఓర్సు వెంకటేశ్వర్లు ఆరిఫ్ ,గంజి విజయ, గార్లపాటి శ్రీనివాస్, మాకం చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.



# అరైవ్ - ఎలైవ్' రోడ్డు భద్రత ఉద్యమం కార్యక్రమంపై అవగాహన కల్పిస్తున్న మునగాల సి.ఐ.డి రామకృష్ణారెడ్డి

**- మునగాల:సూర్యాపేట జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు మునగాల మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో మునగాల సీ.ఐ. రామకృష్ణరెడ్డి ,**

**- ఎస్సై బి ప్రవీణ్ కుమార్ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణపై, రోడ్డు భద్రత మహా ఉద్యమాన్ని పోలీస్ కళా బృందం తో ప్రజలకు అవగాహన కలిపించడం జరిగింది.**

**- మునగాలసీ.ఐ. డీ రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ,**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 13**

'అరైవ్ – ఎలైవ్' (సురక్షిత గమ్యం – సజీవ ప్రయాణం) అనేది కేవలం ఒక్క రోజు కార్యక్రమం కాదని, నిరంతర సామాజిక ఉద్యమమని పేర్కొన్నారు. భద్రరోడ్డు భద్రత పట్ల ప్రతి పౌరుడు, ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం పౌరులు బాధ్యతగా ఉండడం, ప్రయాణ సమ యంలో సురక్షిత గమ్యాలను చేరుకోవడం లక్ష్యంగా అరైవ్ – ఎలైవ్ అనే కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని ఇది ఈరోజు జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ప్రతి కాలనీలో ప్రతి మండలంలో పోలీసులు పౌరుల భాగస్వామ్యంతో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రత పట్ల పౌరులకు విస్తృత అవగాహన కలిగి ఉండాలని, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం కృషి చేయాలనీ అన్నారు. డిఫెన్సివ్ డ్రైవింగ్ ద్వారా ప్రమాదాలను నివారించవచ్చు అని సూచించారు, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తే ప్రమాదాలను నూటికి నూరు శాతం అరికట్టవచ్చని వ్యక్తం చేశారు. వాహన చోదకుల నిర్లక్ష్యమే ప్రాణాంతకమవుతోందని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు మాత్రమే కాకుం డా, వెనుక కూర్చున్న వారు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, లేనిప క్షంలో కఠిన జరిమానాలు విధిస్తామని స్పష్టం చేశారు. కారులో ప్రయాణించే ప్రతి ఒక్కరూ సీటు బెల్ట్ ధరించాలని, రాంగ్ రూట్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్ మృత్యు వుకు ఆహ్వానం పలకడమేనని అన్నారు. మద్యం సేవించి వాహనం నడిపేవారి పట్ల రాజీలేని కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రహదారి నియమాలు పాటించి ఇతరులకు ఆదర్శంగా నిలిచే పౌరులను 'రహవీర్' (రహదారి హీరో) అని ఆయన అభివర్ణించారు. అనంతరం రోడ్డు భద్రత పట్ల ప్రజా ప్రతినిధులు, గ్రామప్రజలు,విద్యార్థులు, యువకులు, ప్రతిజ్ఞ చేశారు. ఈకార్యక్రమంలో కొక్కిరేణి గ్రామసర్పంచ్ దాసరి శ్రీను, తిమ్మారెడ్డి గూడెం, గ్రామసర్పంచ్ కోల్లపూడి రాము లమ్మ, గణపవరం సర్పంచ్ అమర బోయిన మట్టయ్య, మాజీ ఎంపీపీ ముల కలపల్లి రాములు, ఉపసర్పంచ్ నందిగామ సుశీల, నందిగామ సైదులు, జాన్సీ లక్ష్మి, పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్, లక్ష్మి నారాయణ, కానిస్టేబుల్ కొండల్, శివ, పోలీస్ కళాబృందం సభ్యులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.



# ప్రభుత్వం ఎన్ ఎచ్ ఎమ్ లో పనిచేస్తున్న ఉద్యోగుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

**- ఆప్ మునుగోడు నియోజకవర్గం ఇంచార్జి దువ్వ నవీన్**

**నీలగిరి వార్త/ జనవరి 13/ నల్గొండ జిల్లా ప్రతినిధి**

నారాయణపురం : గత నాలుగు నెలలుగా ఎన్ హెచ్ ఎమ్, అవుట్సోరిసింగ్ ఉద్యోగులకి వేతనాలు చెల్లించటంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యింది. ఈ నేపథ్యంలో ఆమ్ ఆద్మీ పార్టీ మునుగోడు నియోజకవర్గం ఇంచార్జి డాక్టర్ దువ్వ నవీన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి నెల ఒకటో తారికే జీతాలు ఉద్యోగుల అకౌంట్స్ లో వేస్తా అని మాట తప్పిందన్నారు.అదే విధంగా తక్షణమే ప్రభుత్వం స్పందించి వెంటనే ఉద్యోగుల జీతాలు చెల్లించాలని కోరారు.



# ఎమ్మెల్యే బాలు నాయక్ సహకారంతో తండాల్లో విద్యుత్ వెలుగులు

**- మర్రిచెట్టు తాండ స్ట్రీట్ లైట్ ప్రారంభించిన సర్పంచ్**

**- ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేసిన మర్రిచెట్టు తాండ సర్పంచ్ గీత జై లాల్**

**దేవరకొండ నీలగిరి వార్త**

తండాల అభివృద్ధితోపాటు మౌలిక సదుపాయాల కోసం దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ సహకారం మరువలేనిదని దేవరకొండ మండలంలోని మర్రిచెట్టు తండా సర్పంచ్ నేనావత్ గీత జైలాల్ అన్నారు. మంగళవారం తండాలో నూతన పోల్స్ ఏర్పాటు చేసి స్ట్రీట్ లైట్లను ఆమె గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాండకు చేరుకునే రహదారి రోడ్డు ఇరువైపులా విద్యుత్తు లైట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధిలో పాలకవర్గ తోపాటు గ్రామస్తుల సహకారం మరువలేనిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు మైనంపల్లి సర్పంచ్ కోర్ర రామ్ సింగ్ నాయక్, ఉప సర్పంచ్ బాలు, తాండ ముఖ్యులు శివ ,నార్య, దాసు, తౌర్య, రమేష్, పాండు, సాగర్, శ్రీనాథ్ ,సూర్య, తదితరులు పాల్గొన్నారు.



# మునగాలలో సీఎం కప్2026 క్రీడాజ్యోతి టార్చ్ ర్యాలీ,ను

**- ప్రారంభించిన ఎంపీడీవో కుంటల రమేష్ దీన్ దయాల్,, గ్రామ సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్"**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 13**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈనెల 8వ తేదీ నుంచి 15వ తేదీ వరకు జిల్లాల వ్యాప్తంగా నిర్వహిస్తున్న చీఫ్ మినిస్టర్స్ కప్2026 కార్యక్రమంలో భాగంగా క్రీడాజ్యోతి టార్చ్ ర్యాలీని మున గాల మండలంలో ఘనంగా నిర్వహిం చారు.మునగాల మండల క్రీడా శాఖ ఆధ్వ ర్యంలో మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం నుంచి ప్రభుత్వ వైద్యశాల వరకు టార్చ్ ర్యాలీ కొన సాగింది. ఈ కార్యక్రమాన్ని మునగాల గ్రామ సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ, క్రీడలను మరియు క్రీడాకారులను ప్రోత్సహించేం దుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సీఎంస్ కప్2026 ఒక చక్కటి కార్యక్రమమని తెలిపారు. ఈ పోటీల ద్వారా గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు క్రీడాకారుల ప్రతిభను వెలికితీసి మంచి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఈ మినిస్టర్స్ కప్2026ను విజయవంతం చేయాలని కోరారు.అధికారులు మాట్లాడుతూ, మండల, నియోజకవర్గ, రాష్ట్ర స్థాయిలో ప్రజాప్రతినిధులు అందరూ స్పందించి క్రీడాకారులను ప్రోత్సహించి, వారు ఉన్నత స్థాయి క్రీడలకు వెళ్లేలా సహాయ సహ కారాలు అందించాలని సూచించారు. ఈసందర్భంగా ఎస్ఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల సమ యంలో ప్రజలు నిర్లక్ష్యంగా వ్యవహరించ కుండా గాయపడిన వారికి తక్షణమే సహాయం చేయాలని కోరారు. ప్రమాదం జరిగిన తొలి గంటను గోల్డెన్ అవర్గా పరిగణించి, ఆ సమయంలో సహాయం చేసిన వారికి కేంద్ర ప్రభుత్వం మహవీర్ అవార్డుతో పాటు రూ.25,000 నగదు ప్రోత్సాహకం అందిస్తున్నదని తెలిపారు. ఈకార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, మండలంలోని అన్ని శాఖల అధికారులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# షేక్ మైరుద్దీన్,, జ్ఞాపకార్థం గ్రామపంచాయతీకి బీరువా బహుకరణ"చేసిన షేక్ నాగుల్ మీరా"

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 13**

మునగాల: మండల పరిధిలోనిజగన్నాథపురం గ్రామపంచాయతీకి షేక్ నాగుల్ మీరా, తమ్ముడు షేక్ మైరుద్దీన్ జ్ఞాపకార్థం, అలాగే తన కుమార్తె పుట్టినరోజుసందర్భంగా గ్రామపంచాయతీకి బీరువాను బహుమతిఅందజేశారు.ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొల్లం యమునా లింగరాజు,ఉపసర్పంచ్ మద్దనాల మల్లికార్జున్,మాజీసర్పంచ్ వీరబోయిన వెంకన్న,గ్రామపంచాయతీ కార్యదర్శి జెట్టి అనిత,వార్డుసభ్యులు,గ్రామసిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.గ్రామపంచాయతీ అభివృద్ధికి తోడ్పడిన దాత షేక్ నాగుల్ మీరాను గ్రామపెద్దలు అభినందించారు.



# బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ధరావత్ బాలాజీ మృతి బాధాకరం

**- మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 13**

మునగాల: మండల పరిధిలోని బరాఖత్ గూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ధరావత్ బాలాజీ అకాల మరణం చెందడం పట్ల కోదాడ మాజీ ఎమ్మెల్యే శ్రీ బొల్లం మల్లయ్య యాదవ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు.ఈసందర్భంగా బాలాజీ మృతదేహానికి ఆయన నివాళులు అర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ దుఃఖ సమయంలో మనోధైర్యం చేకూరుస్తూ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.బాలాజీ పార్టీ బలోపేతానికి, ప్రజాసేవకు చేసిన కృషిని ఈ సందర్భంగా బొల్లం మల్లయ్య యాదవ్,స్మరించుకున్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు దేవుడు శక్తిని ప్రసాదించాలని ఆకాంక్షించారు.



# టీ వై జె ఎఫ్ 2026క్యాలెండర్ ఆవిష్కరించిన ఎస్ ఐ వెంకటేశ్వర్లు, టీడీపీ రాష్ట్రనాయకులు జడ రాములు యాదవ్

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ జనవరి 13**

టీ వై జె ఎఫ్ యూనియన్ ఎప్పుడు నిజం మాట్లాడుతూ ప్రజల దగ్గరికి వెళ్లి ప్రజల సమస్యల గురించి మాట్లాడుకునే విధంగా తెలంగాణ యూత్ జర్నలిజ ం ఫెడరేషన్ ఉంటుందని ఎస్ఐ డి, వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం టీ వై జె ఎఫ్ 2026 క్యాలెండర్ ,టిడిపి రాష్ట్ర నాయకులు జడ రాములు యాదవ్, తో కలిసి ఆవిష్కరించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం ప్రజల సమస్యలను వెలికితీస్తూ విద్యా వైద్యం ఉపాధి రంగాలపై సంక్షిప్త సమాచారం సేకరిస్తూప్రజలకు ప్రభుత్వ అధికారులకు వారధిగా నిష్పక్షపాతంగా పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీ వై జె ఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు,బంద నకంటి శంకర్, పుట్టల మధు, హెడ్ కానిస్టేబుల్ బిటి నాయక్, సిబ్బంది ఎస్.కె మదర్ హుస్సేన్ కాంగ్రెస్ నాయకులు అమ్మి రెడ్డి రెడ్డి,సీనియర్ ప్రాక్టిషనర్ బంధనకంటి ద్రోణచారీ, సీనియర్ పాత్రికేయులు చల్ల రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.



# క్రీడాకారునికి ప్రోత్సాహకంగా11000/ ఆర్థిక సహాయం అందించిన గ్రామ సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్"

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త:జనవరి 13**

మునగాల:ఆల్ ఇండియా సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ ,ఎస్ పి అర్ టీ యూ యూనివర్సిటీ నుండి క్రికెట్ కు సెలెక్ట్ అయినా మునగాల గ్రామానికి చెందిన జక్కుల వినోద్ తండ్రి గురుమూర్తి నీ సన్మానించిన మునగాల గ్రామసర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్. అనంతరం ఆయన కు నల్లపాటి శ్రీరామ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రోత్సాహకంగా 11 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. జక్కుల వినోద్ మాట్లాడుతూ, నన్ను ప్రోత్సహిస్తూ ఆర్థిక సహాయం చేసిన శ్రీరామ్ ఫౌండేషన్,మునగాల గ్రామ సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు.



# బహుజన రాజ్య స్థాపనకు కృషి చేయాలి

- ఈనెల 21న చలో హైదరాబాద్ కు తరలి రావాలి.....
- ఎమ్మార్పీఎస్ దక్షిణాది జిల్లాల అధ్యక్షులు చింతా బాబు మాదిగ......

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 13**

మునగాల:అణగారిన వర్గాలకు రాజ్యాధికారమే లక్ష్యంగా జరిగే పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలని ఎమ్మార్పీఎస్ దక్షిణాది జిల్లాల అధ్యక్షులు చింతా బాబు మాదిగ అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డు లో గల అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ యువసేన సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చలకూరి నాగరాజు ఆధ్వర్యంలో ఈనెల 21న చలో హైదరాబాద్ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ నాయకత్వంలో ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచిన మాదిగ సర్పంచ్, ఉప సర్పంచ్ లకు జరిగే ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఇతర ముఖ్య ప్రజా ప్రతినిధులు హాజరవుతున్నందున అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో బహుజన రాజ్య స్థాపనకు బీసీ, ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ అగ్రవర్ణ పేదలను కలుపుకొని వచ్చే అన్ని ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించే దిశగా అడుగులు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా యువసేన అధ్యక్షులు బచ్చలకూరి నాగరాజు మాదిగ, మాజీ కౌన్సిలర్ గంధం యాదగిరి, జిల్లాఉపాధ్యక్షులు కందు కూరినాగేశ్వరరావు, బొల్లెపోగు స్వామి, పిడమర్తి బాబురావు, నారకట్ల ప్రసాద్, కొత్తపల్లి శ్రీను, ఏర్పుల చిన్ని, యలమర్తి ఉపేందర్, పాలడుగు సంజీవ్, గజ్జి మస్తాన్, గంధం జానీ, చంటి,శ్రీను, నరేష్, చింత రాహుల్, తదితరులు పాల్గొన్నారు.



# శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు భోగి సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు

- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు వల్లెపు మాధవరావు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**



ప్రజలకు, మిత్రులకు, శ్రేయాభిలాషులకు మరియు బంధుమిత్రులు, కుటుంబ సభ్యు లతో కలిసి మీరు ఆనందోత్సాహల మధ్య భోగి పండగను జరుపుకోవాలాని మనసారా కోరుకుంటూ భోగి పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన మాధవరావు.ఈ సందర్భంగా వల్లెపు మాధవరావు మాట్లాడుతూ భోగి నాడు తెల్లవారుజామునే లేచి భోగిమంటలు వేయడం ఆనవాయితీ అని ఆవు పేడతో తయారైన పిడకలు, మామిడి, రావి, మేడి చెట్ల అవశేషాలు, తాటాకులు లాంటివి భోగి మంటల్లో వేస్తారు అని. అంతే కాకుండా ఇంట్లోని పాత వస్తువులను కూడా భోగి మంటల్లో వేస్తుంటారు అని అంటే పనికిరాని చెత్త ఆలోచనలకు స్వస్తి పలికి.. కొత్తమార్గంలోకి పయనించాలని దీని అర్థం అని తెలియజేసారు. దక్షిణాయనం నుంచి ఉత్తరాయణం ప్రారంభం కానుండటంతో.. కాలంతో వచ్చే మార్పులను ఆహ్వానించడానికి సిద్ధంగా ఉండాలని బోధించేదే భోగి పండుగ అని, ప్రజలందరు సుఖసంతోషాలతో చక్కటి వాతావరణంలోఆనందయకంగా కుటుంబ సభ్యులతో కలిసి మీరు ఆనందోత్సాహల మధ్య భోగి పండగను జరుపుకోవాలాని మనసారా కోరుకుంటూ మరోసారి మీకు భోగి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# "కొక్కిరేణి గ్రామంలో సిపిఎం పార్టీ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో

- "జిల్లాస్థాయి గ్రామీణ కబడ్డీ పోటీలు ప్రారంభించిన" గ్రామసర్పంచ్ దాసరి శ్రీను (ఐ.ఎన్.)

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 13**

మునగాల:సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సిపిఎం పార్టీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కొక్కిరేణి గ్రామంలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న జిల్లాస్థాయి కబడ్డీ పోటీలను మంగళవారం గ్రామసర్పంచ్ దాసరి శ్రీను లాంఛనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు ములకలపల్లి రాములు, సిపిఎం మండలకార్యదర్శి బురి శ్రీరాములు, సిపిఎం సీనియర్ నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, సిపిఎం జిల్లా కమిటీసభ్యులు ఎస్కే సైదా, వట్టెపు సైదులు,మిట్టగడుపుల ముత్యాలు, జూల కంటి విజయలక్ష్మి, సిపిఎం గ్రామశాఖ కార్యదర్శి నందిగామ సైదులు పాల్గొన్నారు.అలాగే ఐద్వా జిల్లాకమిటీ సభ్యురాలు ములకలపల్లి ఝాన్సీ లక్ష్మి, మండలకమిటీసభ్యులు రేఖ, లింగయ్య, మాజీ సర్పంచ్ రావులపెంట వెంకన్న, మాజీ ఉపసర్పంచ్ రావులపెంట బ్రహ్మం, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ నిడిగొండ శంబయ్య, వెలిదండ మాజీ ఎంపీటీసీ యానాల సుశీల పాల్గొన్నారు.డివైఎఫ్ఐ నాయకులు చిన్న సైదులు, ములకలపల్లి నాగరాజు, మామిడి గురుమూర్తి, ఇంటూరి హుస్సేన్, రేఖ నాగరాజు, రావులపెంట కోటయ్య, శ్రీను, సౌజన్యతో పాటు యువకులు, మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై పోటీలను ఉత్సాహంగా ప్రారంభించారు.కబడ్డీ పోటీల ద్వారా గ్రామీణ యువతలో క్రీడా స్ఫూర్తి పెంపొందుతుందని నాయకులు పేర్కొన్నారు.



# ఎల్కతుర్తిలో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి:**

రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల ప్రాణాలను కాపాడడమే ముఖ్య లక్ష్యంగా ఎల్కతుర్తిలో గౌరవనీయులైన డిప్యూటీ పోలీస్ కమిషనర్ సెంట్రల్ జోన్ శ్రీమతి దారా కవిత మంగళవారం రోజు పర్యటించి రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ఈ సందర్భంగా డీసీపీ దారా కవిత మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడమే ఎక్కువ శాతం రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణమవుతోందని తెలిపారు ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని నాలుగు చక్రాల వాహనదారులు సీటుబెల్ట్ వినియోగించాలని సూచించారు అధిక వేగంతో వాహనాలు నడపడం మద్యం సేవించి వాహనాలు నడపడం మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ వాహనాలు నడపడం వంటి అలవాట్లు ప్రాణాంతకమని ఆమె హెచ్చరించారు ఆటో డ్రైవర్లు ప్రజా రవాణా వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రయాణికుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించడమే కాకుండా సమాజానికి మంచి ఆదర్శంగా నిలవవచ్చని పేర్కొన్నారు కార్యక్రమం అనంతరం ఆటో డ్రైవర్లు మరియు స్థానిక ప్రజలతో ట్రాఫిక్ నిబంధనలు తప్పని సరిగా పాటిస్తామని రోడ్డు భద్రతకు సంపూర్ణ సహకారం అందిస్తామని ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమం ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడంలో ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని అధికారులు తెలిపారు ఈ కార్యక్రమంలో పి. ప్రశాంత్ రెడ్డి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కాజీపేట్, పి. రమేష్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్కతుర్తి, ఎ.ప్రవీణ్ కుమార్ ఎస్సై ఎల్కతుర్తి, ఇతర పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన స్థానిక ప్రజలు మరియు ఆటో డ్రైవర్లకు పోలీసు అధికారులు కృతజ్ఞతలు తెలిపారు భవిష్యత్తులో కూడా ఇలాంటి రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలను మరిన్ని గ్రామాలు మరియు పట్టణాల్లో నిర్వహించనున్నట్లు పోలీసులు తెలిపారు.





# చైనా మంజా విక్రయాలపై నివేదిక ఇవ్వండి

## హైదరాబాద్ సిపిని ఆదేశించిన మానవహక్కుల కమిషన్

**హైదరాబాద్,జనవరి 13 నీలగిరి వార్త**

చైనా మంజా విక్రయాలు, వినియోగంపై రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ సీరియస్ అయింది. దీనిపై ఫిబ్రవరి 26లోగా పూర్తి నివేదిక సమర్పించాలని హైదరాబాద్ సీపీ సజ్జనార్‌ను ఆదేశించింది. తెలంగాణాలో బ్యాన్ చేసిన చైనా మాంజా వాడకం వల్ల జరుగుతున్న గాయాలు, మరణాలపై హ్యూమన్ రైట్స్ అడ్వకేట్ ఇమ్మానేని రామారావు తెలంగాణ స్టేట్ హ్యూమన్ రైట్స్ కమిషన్‌లో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. డిసెంబర్ 30న దాఖలైన ఈ పిటిషన్‌లో.. చైనా మాంజా పూర్తిగా నిషేధించాలని, విక్రయాలు, ఉపయోగంపై కఠిన చర్యలు తీసుకోవాలని రామారావు కోరారు. పిటిషన్‌లో పేర్కొన్న వివరాల ప్రకారం.. రాష్ట్రవ్యాప్తంగా చైనా మాంజా వల్ల తీవ్రమైన గాయాలు, మరణాలు సంభవిస్తున్నాయి. కీసరలో జశ్వంత్ రెడ్డి అనే ఓ బాలుడు తీవ్ర గాయాలపాలయ్యాడు, షమ్షేర్‌గంజ్‌లో జమీల్ అనే వ్యక్తి మెడచుట్టూ లోతైన కోతపడి సుమారు 22 కుట్లు పడ్డాయి. ఈ మాంజా గాజు లేదా మెటల్ కోటింగ్‌తో తయారవుతుంది. దీనిని పతంగుల పోటీల్లో ఉపయోగిస్తుంటారు. ఇది చాలా ప్రమాదకరమైనది అని పిటిషనర్ విన్నవించారు. చైనా మాంజాపై పూర్తి నిషేధం అమలు చేయాలని.. ఈ-కామర్స్ వెబ్‌సైట్లలో దీని అమ్మకాలపైనా చర్యలు తీసుకోవాలని పిటిషనర్లు కోరుతున్నారు. కాగా.. ఇటీవల హైదరాబాద్ పోలీసులు చైనా మాంజా విక్రయాలపై దాడులు చేసి, రూ.1.24 కోట్ల విలువైన స్టాక్ సీజ్ చేశారు. 143 మందిని అరెస్ట్ చేశారు.

# నాయి బ్రాహ్మణ పరపతి సంఘం 3వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహణ

**వరంగల్ నీలగిరి వార్త జనవరి13:**

వరంగల్ నగరంలోని ఎస్ వి ఎన్ రోడ్ బట్టల బజార్ భద్రకాళి నాయి బ్రాహ్మణ పరపతి సంఘం 3వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి ఈ కార్యక్రమం బట్టల బజార్‌లో ఉన్న సంఘ కోశాధికారి సింగారపు రమేష్ గారి షాపు ప్రాంగణంలో పండుగ వాతావరణంలో జరిగింది ఈ కార్యక్రమానికి సంఘ గౌరవ అధ్యక్షులు నాగవెల్లి శ్రీనివాస్ అధ్యక్షులు కొలిపాక వేణు ప్రధాన కార్యదర్శి సింగారపు కమల్ గార్లు హాజరై వేడుకలను విజయవంతంగా నిర్వహించారు సంఘ 3వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సభ్యులకు కూల్ వాటర్ క్యాన్లు స్వీట్స్ పంపిణీ చేసి సేవా కార్యక్రమాన్ని చేపట్టారు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని నిర్వహించిన ఈ కార్యక్రమం సభ్యుల నుంచి విశేష స్పందనను పొందింది ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణుల ఐక్యత సంక్షేమం సామాజిక అభివృద్ధే లక్ష్యంగా పరపతి సంఘం గత మూడు సంవత్సరాలుగా నిరంతరంగా సేవలు అందిస్తోందని తెలిపారు సభ్యుల సమస్యల పరిష్కారం సంక్షేమ కార్యక్రమాలు సామాజిక సేవల విషయంలో సంఘం ముందుండి పనిచేస్తుందని పేర్కొన్నారు భవిష్యత్తులో నాయి బ్రాహ్మణుల సంక్షేమానికి మరిన్ని సేవా కార్యక్రమాలు అవగాహన సదస్సులు సామాజిక కార్యక్రమాలు చేపడతామని వారు ఈ సందర్భంగా వెల్లడించారు ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘానికి తమ మద్దతును ప్రకటించారు నాయిబ్రాహ్మణుల ఐక్యతను చాటేలా నిర్వహించిన ఈ 3వ వార్షికోత్సవ వేడుకలు విజయవంతంగా ముగిశాయి.



# సమ్మక్క జాతరకు రానున్న సిఎం రేవంత్

## మేడారం జాతర రూట్‌లో మరమ్మత్తులు

**ములుగు,జనవరి 13 నీలగిరి వార్త**

సమ్మక్క- సారలమ్మలను దర్శించుకోవడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చే కొత్త దారికి అధికారులు మరమ్మతు పనులు చేపట్టారు. సీఎం నేరుగా హెలీప్యాడ్ నుంచి కాన్వాయ్‌లో కమాండ్ కంట్రోల్ రూమ్ మీదుగా దేవస్థానం ముందు ప్రధాన ద్వారం వద్దకు వచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నారు. గతంలో సీఎం వచ్చే దారికి భక్తుల క్యూలైన్‌గా మార్చేందుకు అధికారులు ప్రణాళికలు రూపొందించారు. దీంతో సీఎం రాకతో భక్తుల దర్శనాలు నిలిపివేసి వారు వేచి ఉండాల్సిన అవసరం లేకుండా కొత్త దారిని ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. అలాగే మహాజాత రకు మేడారం వచ్చే భక్తుల సౌకర్యాల్లో భాగంగా స్నాన ఘట్టాలకు అధికారులు పెయింటింగ్ పనులు ప్రారంభించారు. మెట్లు శుభ్రంగా ఉండే విధంగా ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. సమ్మక్క- సారలమ్మలను దర్శించుకోవ డానికి తరలివచ్చే భక్తులకు అధికారులు ఉచితంగా తాగు నీరు సరఫరా చేస్తున్నారు. ఈ క్రమంలో పలు ప్రాంతాల్లో ట్రాక్టర్ ద్వారా ట్యాంకులు ఏర్పాటు చేసి అందజేస్తున్నారు.

# గాంధీపేరుతో కాంగ్రెస్ నీచ రాజకీయం

- పథకాలతో సహా అన్నిటికి ఇంది, రాజీవ్ పేర్లేనా- వాల్మీకి-అంబేడ్కర్ పేరున్న పథకం పేరు ఎందుకు మార్చారు- కాంగ్రెస్ రాజకీయాలపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి- కరీంనగర్ మున్సిపాలిటీలో బిజెపి జెండా ఎగరేస్తాం- కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు

**కరీంనగర్,జనవరి 13 నీలగిరి వార్త**



ఉపాధి హామీ పథకం పేరు మార్చడంపై కాంగ్రెస్ చేస్తున్న రాజకీయాన్ని నీచ రాజకీయంగా కేంద్రమంత్రి బండి సంజయ్ అభివర్ణించారు. వాల్మీకీ-అంబేద్కర్ ఆవాస్ యోజన (వాంబే) పేరుతో వాజ్‌పేయి తీసుకొచ్చిన ఇండ్ల పథకాన్ని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఎందుకు తీసేశారని ప్రశ్నించారు. వాల్మీకీ, అంబేద్కర్ పేర్లు తొలగించి ఇందిరా ఆవాస్ యోజనగా ఎందుకు మార్చారని, ఇది ఆ మహానుభావులను అవమానించడం కాదా అని విమర్శించారు. అలాగే గతంలో ఎన్టీఆర్ టెర్మినల్‌గా ఉన్న హైదరాబాద్ విమానాశ్రయ టెర్మినల్ పేరును తీసేసి రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుగా ఎందుకు మార్చారని బండి సంజయ్ ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతలపై తీవ్ర విమర్శలు గుప్పించిన ఆయన.. గాంధీ పేరును వాడుకున్నారే తప్ప మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని కాంగ్రెస్ నేతలు పాతరేసి ఆయన ఆత్మను క్షోభకు గురిచేశారని ఆరోపించారు. వారసత్వ రాజకీయాలను గాంధీ వ్యతిరేకించారని గుర్తుచేశారు. అలాగే ఆయన పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ వ్యాఖ్యలపై స్పందించారు. రాముడి బాటలో నడుస్తామని, రాముడి ఆలయాలను నిర్మిస్తామని తాము చెప్పినప్పుడు కాంగ్రెస్‌కు నొప్పి ఎందుకు వస్తోందని ప్రశ్నించారు. దేశంలో అనేక పథకాలు కేంద్ర,రాష్ట్ర భాగస్వామ్యంతోనే నడుస్తున్నాయని, ఈ పథకానికి రాష్ట్ర భాగస్వామ్యం కల్పిస్తే తప్పేముందని నిలదీశారు. ఉపాధి కూలీల వేతనాలను కూడా సకాలంలో ఇవ్వలేని కాంగ్రెస్ నేతలు మాట్లాడటం విడ్డూరమని విమర్శించారు.కరీంనగర్ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించిందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు.

# జాబిశెట్టి హాస్పిటల్ లో రోబోటిక్ మిషన్ ప్రారంభించిన ఎంపీ రవిచంద్ర,మాజీ మంత్రి జలగం

## - హాజరైన పలువురు ప్రముఖులు

**ఖమ్మం, నీలగిరి వార్త జనవరి 13:**

జిల్లా కేంద్రంలోని నెహ్రూ నగర్ లో ఉన్న జాబిశెట్టి ఆర్థోపెడిక్ హాస్పిటల్ లో నూతనంగా ఏర్పాటు చేసిన మోకాళ్ళు, తొంటి మార్పిడి రోబోటిక్ మిషన్ ను బిఆర్ఎస్ పార్టీ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,ఖమ్మం మాజీ మంత్రి జలగం ప్రసాదరావు లు సంయుక్తంగా మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, జిల్లాలో ప్రథమంగా మోకాళ్ళు,తొంటి మార్పిడి సమయంలో రోగులకు నొప్పి తెలియకుండా సులువైన మార్గంలో సర్జరీ చేసేందుకు రోబోటిక్ మిషన్ ను జిల్లా ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ,డాక్టర్ జాబిశెట్టి గౌతమ్(ఎంఎస్),డాక్టర్ రేణుక కు అభినందనలు తెలియజేశారు.మోకాళ్ళు, తొంటి సమస్యతో బాధపడే రోగులు రోబోటిక్ సహాయంతో మార్పిడికి హైదరాబాద్ వంటి పెద్ద నగరాలకు కార్పొరేట్ వైద్యం కోసం వెళ్లేవారు.ఇప్పుడు రోబోటిక్ సహాయంతో చేసే మోకాళ్ళు, తొంటి మార్పిడి మన ఖమ్మంలో అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు డాక్టర్ గౌతమ్ తెలిపారు.దింతో సామాన్య, మధ్య తరగతి కుటుంబాలకు పెద్ద నగరాలకు వెళ్లే ప్రయాస లేకుండా, తక్కువ ఖర్చుతో కూడిన మోకాళ్ళు మార్పిడి సౌకర్యం అందుబాటులోకి తీసుకు రావడం సంతోషంగా ఉందన్నారు. రోబోటిక్ సహాయంతో మార్పిడి చేసుకున్న రోగులకు ఖచ్చితత్వం, తక్కువ నొప్పి, వేగంగా కోలుకోవడం,దీర్ఘకాలికంగా మన్నిక లభిస్తాయన్నారు.మోకాళ్ళ మార్పిడి తో బాధపడే రోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ప్రారంభోత్స కార్యక్రమంలో జాబిశెట్టి హాస్పిటల్ మేనేజ్మెంట్ పార నాగేశ్వరరావు, జాబిశెట్టి శ్రీనివాసరావు,ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కురువెళ్ల ప్రవీణ్,భద్రాద్రి బ్యాంకు ఛైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి, ఆర్టీసీ వెంకటేశ్వరరావు మరియు ప్రముఖ వైద్యులు,వ్యాపారవేత్తలు పాల్గొన్నారు.



# క్రీడాకారులకు సువర్ణావకాశం: రాష్ట్ర స్థాయికి ఎదిగే ఛాన్స్.. జనవరి 17 లోపు రిజిస్ట్రేషన్ చేసుకోండి!

**నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం**



ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కేంద్రం లో గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న క్రీడా పోటీలను ప్రతి క్రీడాకారుడు సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి తహాశీల్దార్ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఈ పోటీలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఈనెల 17.1.2026 తో ముగియనుందని ఆయన తెలిపారు. కావున https://satg.telangana.gov.in/cmcup/signup ద్వారా క్రీడా కారులు ఆన్లైన్ చేసుకోవాలరు.

# పురాతన వస్తువులను పరిశీలించిన ఏడీ డి.బుజ్జి

**నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో స్థానిక బౌద్ధక్షేత్రం వద్ద జరుగుతున్న పనులలో భాగంగా లభించిన అతి పురాతన వస్తువులను పురావస్తు శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డి.బుజ్జి మంగళవారం పరిశీలించారు. ఇటీవల బయటపడ్డ వస్తువులను పరిశీలించారు. వీటి యొక్క విశిష్టత గురించి సంబంధిత అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు... బౌద్ధక్షేత్రం వద్ద జరుగుతున్న పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటు.



# ప్రాచీన ఆచారాలను సంస్కృతిని సంప్రదాయాలను కాపాడుకోవాలి

## - 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ప్రాచీన ఆచారాలను సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవడానికి ముగ్గుల పోటీలు ఎంతో ఉపయోగపడుతుందని 40 వడివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు 13వ తారీఖున 40వ డివిజన్లోని ముకుందా కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు భూక్య వీరన్న గారి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ మరుపల్ల రవి హాజరై మాట్లాడినారు ముగ్గుల పోటీలలో పాల్గొన్న వారందరిలో పోటీ తత్వం పెరిగి బహుమతులు పొందడానికి ప్రయత్నించాలన్నారు పోటీలలో బహుమతులు రాకుంటే నిరాశ చెందకుండా రాబోవు పోటీలలో గెలుపు దిశగా పయనించాలన్నారు ముకుంద కాలనీ అభివృద్ధి కమిటీ పలు సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నారని ఇక ముందు కూడా సమాజానికి ఉపయోగ పడు విధంగా వివిధ కార్యక్రమంలు నిర్వహించాలని ముకుంద కాలనీ అభివృద్ధి కమిటీని కోరి నారు ఇట్టి ముగ్గుల పోటీలలో ప్రథమ బహుమతి స్వప్న ద్వితీయ బహుమతి ముత్తినేని సిరి తృతీయ బహుమతి గుగులోత్ కుట్టి వీరికి కార్పొరేటర్ మరుపల్ల రవి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు పోటీలలో పాల్గొన్న వారందరికీ కన్సోలేషన్ ప్రజలు ఇవ్వనైనది ఈ బహుమతి ప్రధానం కార్యక్రమంలో ముకుంద కాలనీ అధ్యక్షులు భూక్య వీరన్న ప్రధాన కార్యదర్శి ఉల్లి కవిత కోశాధికారి డాక్టర్ ధనసరి కృష్ణవేణి, గౌరవ సభ్యులు జాటోత్ భాస్కర్, ఉల్లి శ్రీకర్, న్యాయనిర్ణేతగా పరంకుశం, పద్మ కాలనీ సభ్యులు ముత్తినేని రజిత శంకేసి సంధ్య భాగ్య గుల్ల పెల్లి కర్ణ మియాపురం సుప్రియ అక్షర కుసుమ సాహితి నివేదిత పాల్గొన్నారు లు పాల్గొన్నారు.



# 28 న కోదండరామ్ పర్యటన ను విజయవంతం చేయండి

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం ఈ నెల 28 న తెలంగాణ జన సమితి వ్యవస్థాపకులు, ఎమ్మెల్సీ కోదండరామ్ పర్యటన ను విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు పేర్కొన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లారాడు. తెలంగాణ ఉద్యమకారులకు ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు..ఇచ్చిన హామీలను క్షేత్ర స్థాయిలో ఉద్యమాలకు శ్రీకారం చుడుతున్నట్లు పేర్కొన్నారు. అందులో భాగంగానే ఈ నెల 28న నేలకొండపల్లి లో టీజేఎస్ జిల్లా ఇంచార్జి జనరల్ బాడీ సమావేశం ను నిర్వహించినట్లు తెలిపారు . ఈ సమావేశం కు కోదండరామ్ తో పాటు, రాష్ట్ర నాయకులు హజరవుతున్నట్లు తెలిపారు. నూతన కమిటీలు ఏర్పాటు చేయటం తో పాటు, భవిష్యత్ కార్యాచరణ ను ప్రకటిస్తారని తెలిపారు. కావునా కార్యకర్తలు, ఉద్యమకారులు సకాలంలో హజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు మాదాను శ్రీనివాసరావు, రాజేందర్ నాయక్, తీగ రాములు, వెంకటేశ్వరరావు, బెల్లంకొండ నాగేశ్వరరావు, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పారిశుధ్య సిబ్బంది,కార్పొరేటర్లు,ఉద్యోగులు,ఆర్ పి లకు కూపన్ లను అందిస్తాం

## - నగర మేయర్ గుండు సుధారాణి.

## - ఉచిత మెడికల్ పరీక్షల కూపన్ లను అందజేసిన మెడికవర్ యాజమాన్యం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

కార్పొరేటర్ లు పారిశుధ్య సిబ్బంది బల్దియా ఉద్యోగులు మెప్మా కు చెందిన రిసోర్స్ పర్సన్స్ (ఆర్ పి)లకు వివిధ రకాల ఆరోగ్య పరీక్షలను ఉచితం గా నిర్వహించుకోవడానికి వీలుగా కూపన్ లను అందజేయనున్నట్లు నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి తెలిపారు.

మంగళ వారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ ఛాంబర్ లో నిర్వహించిన కార్యక్రమం లో మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యం మేయర్ కు ఉచిత పరీక్షల కూపన్ లను అందజేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ ఇటీవల జీ డబ్ల్యూ ఎం సి,మెడికవర్ ఆసుపత్రి వారి తో కలిసి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి పారిశుధ్య సిబ్బంది ఉద్యోగులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని,ఐతే రెగ్యులర్ గా సిబ్బందికి కార్పొరేట్ వైద్య పరీక్షలు అందజేయాలని సంకల్పించి మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యం సుమారు 4 వేల మందికి ఉచితం గా వివిధ పరీక్షలు నిర్వహిస్తుందని ఇందుకు సంబంధించిన ఉచిత కూపన్ లను ఆసుపత్రి యాజమాన్యం అందించారని వీటిని పారిశుధ్య సిబ్బందికి ఉద్యోగులకు అందజేస్తామని ఈ కూపన్ వెంట తీసుకెళ్లడం ద్వారా 14 రకాల వివిధ పరీక్షలను ఉచితం గా అందుతాయని, పారిశుధ్య సిబ్బంది, ఉద్యోగుల కుటుంబసభ్యుల కైతే రూ. వెయ్యి కే పరీక్షలు నిర్వహిస్తారని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భం గా మేయర్ అన్నారు.ఈ కార్యక్రమం లో ఈ ఈ లు రవి కుమార్ మహేందర్ సంతోష్ బాబు డి ఈ సారంగం ఏ ఈ హరి కుమార్ సీనియర్ మార్కెటింగ్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న 241 కిలోలు 956 గ్రాముల గంజాయి, 226 గ్రాముల హాషీష్ దగ్ధం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఈగల్ ' ఎలైట్ యాక్షన్ గ్రూప్ ఫర్ డ్రగ్ లా అండ్ ఇన్ఫోర్స్మెంట్ శాఖ ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన ఎన్డీపీఎస్ చట్టం కింద ఉన్న కేసులకు సంబంధించిన గంజాయి, హాషీష్ను దగ్ధం చేశారు.మంగళవారం మహబూబాబాద్ జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ సమావేశం నిర్వహించి, న్యాయస్థాన అనుమతితో వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్నమొత్తం ఒక కోటి ఇరవై ఒక లక్షల యాభై ఆరు వేల ఐదు వందలు రూపాయల విలువ గల 241 కిలోలు 956 గ్రాముల గంజాయి 226 గ్రాముల హాషీష్ ను నిబంధనల ప్రకారం దగ్ధం చేయడం జరిగింది.మహబూబాబాద్ టౌన్, డోర్నకల్, కేశముద్రం, కురవి, గూడూరు, గర్ల, మరిపెడ తదితర పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన కేసులకు సంబంధించిన మాదక ద్రవ్యాలను వరంగల్ కాకతీయ మెడి వేస్ట్ యూనిట్ లో ప్రత్యేక యంత్రాల ద్వారా పూర్తిగా దగ్ధం చేసి నాశనం చేశారు.మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, నిల్వ, వినియోగంపై జిల్లా పోలీస్ శాఖ కఠిన చర్యలు కొనసాగిస్తుందని,యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని,గంజాయి సాగు, రవాణా, విక్రయాలకు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. శబరీష్ హెచ్చరించారు.మాదక ద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే సమీప పోలీస్ స్టేషన్కు లేదా పోలీస్ అధికారులకు తెలియజేయాలని ప్రజలను కోరారు.





# వెట్ ల్యాండ్ చిత్తడి నేలల గుర్తింపు పరిరక్షణ పై వరంగల్ కలెక్టరేట్లో






## - వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ జిల్లాలో చిత్తడి నేలల గుర్తింపునకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు.మంగళవారం కలెక్టరేట్లో జరిగిన వెట్ ల్యాండ్( చిత్తడి నేలల ) గుర్తింపు, పరిరక్షణకు వివిధ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన కమిటీ సమావేశం జిల్లా అటవీశాఖ అధికారి అనుజ్ అగర్వాల్ తో కలిసి కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు జిల్లాలో చిత్తడి నేలలు, దాని ప్రాముఖ్యత చిత్తడి నేలల నోటిఫికేషన్ ఆవశ్యకత గురించి వివరించారు. కమిటీ సభ్యులు క్షేత్ర స్థాయిలో పర్యటించి చిత్తడి నేలల డేటాను సమర్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. వెట్ ల్యాండ్ పరిమితి స్పష్టంగా తెలిసేలా సర్వే శాఖ సహకారంతో పట్టా భూములు సర్వే నంబర్లు స్పష్టంగా తెలిసేలా పొందు పరచాలని అన్నారు. . ఇళ్లల్లో స్వభావ మార్పు చేయకుండా నిర్మాణ వ్యర్థాలు శుద్ధి చేయని వ్యర్థాలు వేయకుండా పర్యవేక్షించాలని అన్నారు. డీఎఫ్ఓ అనూజ్ అగర్వాల్ మాట్లాడుతూ చిత్తడి భూముల జియో ట్యాగింగ్ చేస్తున్నామని, ఆయా భూముల్లో నిర్మాణాలు పరిశ్రమల ఏర్పాటుకు అనుమతి ఉండదని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యా రాణి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవోలు, తదితరులు పాల్గొన్నారు

# సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవడం పై రోడ్ సేఫ్టీ అరైవ్ లైవ్ అవగాహన కార్యక్రమం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



రోడ్డు భద్రత కార్యక్రమం లో భాగంగా మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖ వారు ఖతీతీఅజవ ఖశ్రీఅజవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా!అందులో భాగంగా మంగళవారం దామెర పోలీసు వారు దామెర గ్రామ పరిధిలోని గురుకుల గ్రౌండ్ వద్ద =శ్మీ౧ ఋుటవ్౨-ూతీతీఅజవ ూశ్రీఅజవ( సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవడం) పై కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వరంగల్ ఈస్ట్ జోన్ డిసిపి, అంకిత్ కుమార్ శ్రూా , పరకాల ఏసిపి సతీష్ బాబు , పరకాల రూరల్ సీఐ రంజిత్ రావు , దామెర ఎస్సై కొంక అశోక్ , దామెర పోలీసు సిబ్బంది సుమారు 300 మంది దామెర మండలానికి చెందిన సర్పంచులు, నాయకులు, క్రీడాకారులు విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో డిసిపి,ఏసిపి రోడ్డు భద్రత యొక్క ప్రాధాన్యత అతివేగం మద్యం సేవించి వాహనాలు నడిపితే కలిగే నష్టాల గురించి, హెల్మెట్ యొక్క ప్రాధాన్యత గురించి, తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు డ్రైవింగ్ అనుమతి ఇస్తే జరిగే నష్టాల గురించి ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలు పాటించాలని మోటారు వాహనాల చట్టం గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించినప్పుడే, రోడ్డు ప్రమాద రహిత రాష్ట్రాన్ని నిర్మించగలమని, రోడ్డు భద్రతను ఒక ప్రజా ఉద్యమంగా మార్చాలని ప్రజల భద్రతే మా బాధ్యత అని తెలిపినారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# కరీమాబాద్ ఉర్సు దర్గా 470 వ ఉత్సవాల్లో పాల్గొన్న

- గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

మంగళవారం వరంగల్ తూర్పు నియోజకవర్గం లో కరీం బాద్ ఉరుసు దర్గా లో 470 ఉర్సు షరీఫ్ హజరత్ సయ్యద్దునా జలాల్దిన్ షాద్ జమాల్ ఒళ్ళు బహిర్ మాషీకీ ఏ రబ్బాని సాని బాగ్దాది ఉర్సు జాకీర్ వరంగల్ దర్గా సజ్జదా నాషిన్ ( పీఠాధిపతి) అజరతు సయ్యద్ షా మొహిద్దిన్ హైమత్ బత్తర్ ఖాద్రి సాహెబ్ కుబ్లా రఫిక్ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరిని పీఠాధిపతులు శాలువులతో పూలే బొక్కలతో సన్మానించారు. అనంతరం దర్గాలో చాదర్ కప్పి ప్రార్థించినారు అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో నాగవెల్లి సుమన్ వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

- గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

అభివృద్ధి పనుల్లో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు.మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయ మేయర్ ఛాంబర్ లో యూ ఐ డిఎఫ్, 15 ఫైనాన్స్ తదితర పథకాల క్రింద చేపడుతున్న అభివృద్ధి పనులపై ఇంజనీరింగ్ అధికారులతో డివిజన్ల వారీగా పలు సమీక్షించి త్వరితంగా చేపట్టుటకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పలు పథకాల కింద నిర్వహిస్తున్న అభివృద్ధి పనులను త్వరితంగా పూర్తి చేయాలన్నారు. ఈ సమీక్షలో ఎస్ ఈ సత్యనారాయణ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంతోష్ బాబు, రవి కుమార్,, డి ఈ లు ఏఈలు తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీ రవిచంద్రను సత్కరించిన ట్రాన్స్ కో ఎస్ఈ

ఖమ్మం, నీలగిరి వార్త జనవరి13:

బుర్హాన్ పురంలోని తన క్యాంపు కార్యాలయం లో రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్రను మంగళవారం ఖమ్మం ట్రాన్స్ కో ఎస్ఈ శ్రీనివాసచారి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిప్యూటీ చీఫ్ మినిస్టర్ మల్లు భట్టి విక్రమార్క స్వయంగా పంపిన దసరా శుభాకాంక్షల లేఖ ను అందజేశారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు, వినియోగదారులకు అందిస్తున్న సౌకర్యాలను ఆ లేఖ లో వివరించారు.అనంతరం ఎస్ఈ తన సిబ్బంది తో కలిసి ఎంపీ రవిచంద్ర ను షాలువాతో సత్కరించి, మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఏడీఈ నాగార్జున, ఏఈ రవికుమార్ పాల్గొన్నారు.



# సిఎం ఫోటోల మార్ఫింగ్ వ్యవహారం

- ఐఎఎస్ మహిళా అధికారిని కించపరచేలా వార్తలు
- రెండు ఘటనలపై సిట్ ఏర్పాటు చేస్తూ డిజిపి ఉత్తర్వులు
- నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్‌కు సిట్ బాధ్యతలు

హైదరాబాద్,జనవరి13 నీలగిరి వార్త

హైదరాబాద్ సీసీఎస్‌తో పాటు నారాయణపేట జిల్లా మద్దూర్‌లో నమోదైన సంచలన కేసుల్లో తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ప్రత్యేక దర్యాప్తు బృందంను ఏర్పాటు చేశారు. ఈ సిట్‌కు హైదరాబాద్ సీపీ సజ్జనార్ నాయకత్వం వహించనున్నారు. మొత్తం ఎనిమిది మంది సభ్యులతో ఈ ప్రత్యేక బృందాన్ని డీజీపీ ఏర్పాటు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫొటోలను అసభ్యకరంగా పోస్ట్ చేసిన వ్యవహారంలో తెలంగాణా పబ్లిక్ టీవీ వాట్సాప్ గ్రూప్‌నకు చెందిన కావలి వెంకటేశ్‌పై కేసు నమోదైంది. కాంగ్రెస్ నేత గూళ్ల నరసింహ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ నెల 11న మద్దూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. తాజాగా ఓ మహిళా ఐఏఎస్ అధికారిని కించపరిచే విధంగా వార్తలు టెలికాస్ట్ చేసిన వ్యవహారంలో హైదరాబాద్ సీసీఎస్‌లో మరో కేసు నమోదైంది. ఈ కేసులో రెండు తెలుగు న్యూస్ ఛానల్స్, ఏడు యూట్యూబ్ ఛానళ్లపై కేసులు నమోదు చేశారు. ఈ వ్యవహారంపై ఐఏఎస్ అధికారుల సంఘం కార్యదర్శి జయేశ్ రంజన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు చర్యలు చేపట్టారు. ఈ రెండు కీలక కేసుల్లో దర్యాప్తు బాధ్యతను సిట్‌కు అప్పగించారు. నారాయణపేట జిల్లా మద్దూర్, హైదరాబాద్ సీసీఎస్‌లో నమోదైన కేసులపై విచారణకు తెలంగాణ ప్రభుత్వం సిట్ ఏర్పాటుచేసింది. హైదరాబాద్ సీపీ సజ్జనార్ నేతృత్వంలో 8 మందితో సిట్ ఏర్పాటు చేస్తూ డీజీపీ శివధర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. కావలి వెంకటేశ్ అనే వ్యక్తి సీఎం ఫొటోలను అసభ్యకరంగా రూపొందించి వాట్సప్ గ్రూపులో పోస్ట్ చేశాడు. మహిళా ఐఏఎస్‌ను కించపరుస్తూ వార్తలను ప్రచారం చేయడంపై సీసీఎస్‌లో కేసు నమోదు చేశారు. ఐఏఎస్ అధికారుల సంఘం ఫిర్యాదు మేరకు రెండు తెలుగు న్యూస్ ఛానళ్లతో పాటు ఏడు యూట్యూబ్ ఛానళ్లపై కేసులు పెట్టారు. ఈ రెండు కేసుల వ్యవహారంపై సిట్ దర్యాప్తు చేయనుంది. సిట్‌లో సభ్యులుగా నార్త్ రేంజ్ జాయింట్ సీపీ శ్వేత, చేవెళ్ల డీసీపీ రాఘవేంద్ర, సైబర్‌సెల్ ఇన్‌స్పెక్టర్ శంకర్‌రెడ్డి, సైబర్‌సెల్ ఎస్సై హరీశ్ ఉన్నారు.

# సమ్మక్కసారలక్క జాతరను కుంభమేళాకు మించి ఘనంగా నిర్వహించాలి





- రూ.250 కోట్లకుపైగా నిధులతో పనులు, సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పర్యవేక్షణ.
- మేడారం జాతర ఏర్పట్లపై రాష్ట్ర మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీతక్క

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఈనెల 28వ తేదీ నుండి 31 వ తేదీ వరకు జరిగే మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు ఈసారి గత జాతరకానా రెట్టింపు సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున ప్రభుత్వంలోని వివిధ శాఖలు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర మంత్రులు అడ్లూరి లక్షణ్ కుమార్, దనసరి అనసూయలు అన్నారు. మేడారం జాతరపై నేడు డా. బీ.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశంలో రాష్ట్ర గిరిజన, ఎస్సి సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్షణ్ కుమార్, రాష్ట్ర పంచాయితీరాజ్, మహిళా, శిశు సంక్షేమ శాఖామంత్రి దనసరి అనసూయ (సీతక్క) లు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అరవింద్ కుమార్, సవ్యసాచి ఘోష్, అడిషనల్ డీజీలు విజయ్ కుమార్, స్వాతి లక్రా, వివిధ శాఖ కార్యదర్శులు, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్షణ్ కుమార్ మాట్లాడుతూ, గత 2024 మేడారం జాతరకు కోటిన్నర మంది హాజరుకాగా, ఈసారి 2026 లో జాతరకు దాదాపు గతంలో ఎన్నడూ లేనివిధంగా రూ. 150 కోట్ల నిధులను మంజూరు చేసి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నందున ఈసారి దాదాపు మూడు కోట్ల మంది భక్తులు హాజరవుతారని అంచనా వేస్తున్నామని వివరించారు. సమ్మక్కసారలక్క జాతరను కుంభమేళాకు మించి అద్భుతంగా నిర్వహించి, రాష్ట్ర ప్రభుత్వానికి జాతీయ స్థాయిలో మంచి పేరు తీసుకురావాలని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులకు పిలుపునిచ్చారు. ఈ మహాజాతరను విజయవంతంగా నిర్వహించడం ప్రతి అధికారికి ఒక బాధ్యతగా తీసుకుని, ఏ చిన్న లోపం కూడా లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆయన సూచించారు.దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ జాతరకు రూ.150 కోట్లకుపైగా నిధులు కేటాయించి అత్యంత ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. ఈ నిధులతో మౌలిక వసతులు, భద్రత, రవాణా, పారిశుద్ధ్యం, వైద్య సేవలు వంటి అన్ని విభాగాల్లో సమగ్ర ఏర్పాట్లు చేయనున్నట్లు చెప్పారు.ఏ ఒక్క భక్తుడికి కూడా ఇబ్బంది కలగకూడదన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేసిన మంత్రి, జాతరకు వచ్చే భక్తులు సులభంగా గమ్యానికి చేరుకునేలా అన్ని ప్రధాన రహదారులు, అంతర్గత మార్గాల్లో స్పష్టమైన దిశా సూచిక బోర్డులు, బ్యానర్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తులు ఎలాంటి అయోమయానికి గురికాకుండా ట్రాఫిక్ నియంత్రణ పటిష్టంగా ఉండాలని, ప్రత్యేక రూట్ మ్యాప్‌లతో పాటు అవసరమైన చోట వన్‌వే వ్యవస్థ అమలు చేయాలని సూచించారు.ఈ జాతరపై క్యాబినెట్ మొత్తం ప్రత్యేక దృష్టి సారించిందని, మంత్రులందరూ సమన్వయంతో పనిచేస్తూ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారని మంత్రి అడ్లూరి తెలిపారు. ఇలాంటి స్థాయి సమిష్టి పర్యవేక్షణ గతంలో ఎప్పుడూ జరగలేదని ఆయన పేర్కొన్నారు.తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్ సహా పలు రాష్ట్రాల నుంచి లక్షలాదిగా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున, అందుకు అనుగుణంగా వసతి, పార్కింగ్, రవాణా సౌకర్యాలను విస్తృతంగా ఏర్పాటు చేయాలని తెలిపారు. పార్కింగ్ విషయంలో వీఐపీలుసామాన్య భక్తులు అనే తేడా లేకుండా, అందరికీ సమాన సౌకర్యాలు కల్పించాలని స్పష్టం చేశారు.రాష్ట్ర పంచాయితీ రాజ్, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ, ఈసారి జాతర ఏర్పాట్లకు రూ. 150 కోట్లతో పాటు గద్దెల పునరుద్ధరణ పనులకు రూ. 101 కోట్లు మొత్తం 251 కోట్లను రాష్ట్ర ముఖ్యమంత్రి మంజూరు చేశారని వివరించారు. జాతరకు వచ్చే ప్రతీ భక్తులకు సాఫీగా దర్శనం లభించేలా ప్రాధాన్యత నిస్తున్నట్టు అన్నారు. ఇందుకు గాను ప్రతీ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. రాష్ట్ర స్థాయిలో వివిధ శాఖ కార్యదర్సులు, హెచ్.ఓ.డీ లతో ప్రత్యేకంగా వాట్స్-అప్ గ్రూప్ ను ఏర్పాటు చేసి జాతర నిర్వహణపై ప్రత్యేకంగా పర్యవేక్షించాలని సీతక్క సూచించారు. శానిటేషన్, తాగునీరు, రవాణా, భద్రతాలపై ప్రత్యేకంగా ద్రుష్టి సారించాలని, ప్రధానంగా టాయిలెట్ లను మరింత పెంచాలని కోరారు. జాతర సందర్భంగా గురు, శుక్ర వారాల్లోనే ప్రతి రోజు కనీసం 40 లక్షల మంది భక్తులు ఉంటారని, ఇందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. మేడారం జాతరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2010 నుండి ప్రతీ సంవత్సరం వస్తున్నారని, వచ్చే వందేళ్లకు సరిపడా అభివృద్ధి కార్యక్రమాలకు మొట్టమొదటిసారిగా పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేశారని సీతక్క గుర్తు చేశారు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు మాట్లాడుతూ, జాతర నిర్వహణ ఏర్పాట్లపై రాష్ట్ర ముఖ్యమంత్రి నిరంతరం పర్యవేక్షిస్తున్నందున అన్ని శాఖల ఉన్నతాధికారులు జాతర పనులకు సకాలంలో పూర్తయ్యేలా ప్రత్యేక దృష్టి సాధించాలని పేర్కొన్నారు. జాతర సందర్భంగా భక్తులకు చేసిన ఏర్పాట్లు, రవాణా, ఇతర సౌకర్యాలు, భక్తులు పాటించాల్సిన సూచనలపై విస్తృత స్థాయిలో సమాచారాన్ని అందించాలని తెలిపారు. మేడారానికి వచ్చే ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ నియంత్రణకుగాను డ్రోన్ లను ఉపయోగించుకోవాలన్నారు. అదేవిధంగా, జాతర సమాచారాన్ని, నియమ నిబంధనలను తెలియ చేసే ప్రత్యేక యాప్ ను/ క్యూ.ఆర్ కోడ్ రూపొందించి విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. పార్కింగ్ ఏరియాలలో కూడా ప్రత్యేకంగా వాటర్, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. శానిటేషన్, పరిశుభ్రతపై ప్రత్యేక ద్రుష్టి సాధించాలన్నారు. ప్రస్తుతం మేడారంలో జరుగుతున్న జాతర ఏర్పాట్లు, పురోగతి తదితర విషయాలను తెలియచేసే నివేదికను ప్రతీ రోజూ తమకు సమర్పించాలని సంబంధిత శాఖల కార్యదర్శులను కోరారు.ఈ సందర్భంగా, మేడారం జాతరకు వివిధ శాఖలు చేస్తున్న ఏర్పాట్లు, చేపట్టిన పనులు, వాటి పురోగతి పై ములుగు జిల్లా కలెక్టర్ దివాకర పవర్ పాయింట్ ప్రసెంటేషన్ ద్వారా వివరించారు. ఈసారి జాతరకు దాదాపు మూడు కోట్ల మంది హాజరవుతారని అంచనా వేసినట్లు తెలిపారు. తదితర ప్రారంభానికి ముందే దడపా 30 శాతం భక్తులు సందర్శిస్తారని అన్నారు. జాతర సమయంలో 60 శాతం నుండి 65 శాతం వరకు, జాతర అనంతరం 5 శాతం భక్తులు మేడారం సందర్శిస్తారని వివరించారు. మేడారం జాతరపై ములుగు జిల్లా యంత్రాంగం రూపొందించిన ప్రత్యేక లోగో, యాప్, వీడియోలను మంత్రులు సీతక్క, లక్షణ్ కుమార్, సి.ఎస్ రామకృష్ణ రావు లు ఆవిష్కరించారు.

# జాతీయ సీనియర్ ఖోఖో లో మహారాష్ట్ర, రైల్వేస్ ముందంజ

- లీగుల్లోనే నిష్క్రమించిన తెలంగాణ మహిళల జట్టు.
- నేడు క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ లు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కాజీపేట రైల్వే స్టేడియంలో జరుగుతున్న 58వ జాతీయ సీనియర్ నేషనల్ ఖోఖో ఛాంపియన్షిప్ లో నిరుటి విజేతలు రైల్వేస్, మహారాష్ట్రలు ముందంజలో నిలుస్తున్నాయి. మంగళవారం జరిగిన లీగ్ మ్యాచ్ లో మహిళల డిఫెండింగ్ ఛాంపియన్ మహారాష్ట్ర 44-10 స్కోర్ తేడాతో ఉత్తరప్రదేశ్ పై, పురుషుల డిఫెండింగ్ ఛాంపియన్ రైల్వేస్ 39 -12 స్కోర్ తేడాతో పుదుచ్చేరి పై గెలిచి ప్రీ క్వార్టర్ ఫైనల్ కు చేరాయి. మహిళల విభాగంలో కొల్హాపూర్ 23-4 తో హర్యానాపై, గుజరాత్ 26 -21 తో కేరళ పై, కర్ణాటక 27-18 తో పశ్చిమ బెంగాల్ పై, తమిళ నాడు 19-12 తో ఆంధ్ర ప్రదేశ్ పై, ఒడిశా 30- 18 తో విధర్భపై, ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా 25 -12 తో పంజాబ్ పై ఢిల్లీ 35 -16 తో రాజస్థాన్ పై గెలిచి ప్రీ క్వార్టర్ ఫైనల్ చేరాయి.

పురుషుల విభాగంలో....

కర్ణాటక 24- 19 తో ఆతిథ్య తెలంగాణపై గెలుపొందింది. తొలి అర్ధ భాగంలో కర్ణాటక 15- 9 స్కోర్ సాధించింది. కర్ణాటక జట్టులోని జి.సునిల్ 2.30 టైమింగ్ ఇవ్వడమే కాకుండా నాలుగు పాయింట్లు సాధించాడు. తెలంగాణ జట్టులోని టి.నిరీక్షణ్ 2.40, జై కుమార్ 1.40 , జీ దినేష్ 50 సెకండ్స్ ఆడారు. కెప్టెన్ రాకేష్ సైతం 4పాయింట్లు చేజింగ్ లో సాధించాడు. క్వార్టర్ ఫైనల్ లో తెలంగాణ జట్టు ఆంధ్ర ప్రదేశ్ తో తలపడనుంది.మిగతా లీగ్ మ్యాచ్ లో కేరళ 28- 23 తో ఢిల్లీ పై,పశ్చిమబెంగాల్ 27- 21 తో చత్తీస్ గడ్ పై , ఆంధ్ర ప్రదేశ్ 28 -25 తో తమిళనాడు పై , మహారాష్ట్ర 24 -15తో ఉత్తరప్రదేశ్ పై,0 కొల్హాపూర్ 29 -22 తో గుజరాత్ పై, ఒడిశా 25- 11 తో విదర్భపై విజయాలు సాధించి ప్రీ క్వార్టర్ ఫైనల్ కీ చేరాయి.

క్వార్టర్ ఫైనల్ మ్యాచ్లు బుధవారం ఉదయం నుండి జరగనున్నాయి.

ముగిసిన మహిళల పోరాటం....

తెలంగాణ ఖోఖో అసోసియేషన్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జాతీయ సీనియర్ ఖో ఖో ఛాంపియన్షిప్ లో ఆతిథ్య మహిళల జట్టు పోరాటం ముగిసింది. తెలంగాణ జట్టులోని క్రీడాకారుల సమన్వయ లోపం, కీలక దశలో రాణించకపోవడంతో లీగ్ దశలో నిష్క్రమించింది. గ్రూప్ డి విభాగంలో మొత్తం మూడు మ్యాచ్లు ఆడిన తెలంగాణ కేవలం ఒక మ్యాచ్ గెలిచింది. మంగళవారం ఉదయం పుదుచ్చేరితో జరిగిన మ్యాచ్లో 36-4 స్కోర్ సహా ఇన్నింగ్స్ తేడాతో తెలంగాణ మహిళల జట్టు విజయం సాధించింది. జట్టులోని కె.రుక్మిణి డిపెండింగ్లో 4.10 టైమింగ్ ఇవ్వడమే కాకుండా రెండు పాయింట్లు సాధించింది. కే మహేశ్వరి రెండు టర్న్ లలో 3.30, 2.50 , ఎం శ్రీలక్ష్మి 3.30 టైమింగ్ ఇచ్చారు. అయితే అంతకుముందు తెలంగాణ, రాజస్థాన్ తో 20-22 స్కోర్ తో కేవలం రెండు పాయింట్లు తేడాతో ఓటమి పొందింది. ఈ మ్యాచ్లో అఖిల రెండు మార్లు 2.30 టైమింగ్ ఇవ్వగా, అనూష 8 పాయింట్స్ సాధించడం విశేషం. ఢిల్లీతో జరిగిన మ్యాచ్లో తెలంగాణ 14- 21 తేడాతో పరాజయం పాలైంది. ఈ మ్యాచ్లో అఖిల 2.20, శ్రీలక్ష్మి2.10 టైమింగ్ ఇవ్వగా, అనూష రెండు పాయింట్లు సాధించింది.మంగళవారం జరిగిన పలు పోటీలను భారత ఖో ఖో సమాఖ్య ప్రధాన కార్యదర్శి ఉప్కార్ సింగ్, తెలంగాణ ఖో ఖో అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జంగా రాఘవరెడ్డి నాతి కృష్ణమూర్తి, హనుమకొండ హైదరాబాద్ జిల్లాల క్రీడల యువజన శాఖ అధికారులు గుగులోతు అశోక్ కుమార్, నడిపెల్లి సుధాకర్ రావు, సీనియర్ ఖో ఖో కోచ్ యతిరాజ్, వరంగల్ జిల్లా ఖోఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తోట శ్యాం ప్రసాద్ లు ప్రారంభించారు.



# మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల తుదిజాబితా ప్రకటన

మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో 52,43,023 మంది ఓటర్లు

26,80,014 మంది మహిళా ఓటర్లతో వారిదే అగ్రస్థానం

నిజామాబాద్ కార్పొరేషన్‌లో అత్యధికంగా 3,48,051 మంది ఓటర్లు

హైదరాబాద్,జనవరి 13 నీలగిరి వార్త

తెలంగాణలో త్వరలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం తుది ఓటర్ల జాబితాను ప్రకటించింది. ఎన్నికలు జరగనున్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో 52,43,023 మంది ఓటర్లు ఉన్నట్లు వెల్లడించింది. వీరిలో 25,62,369 మంది పురుష ఓటర్లు కాగా.. 26,80,014 మంది మహిళా ఓటర్లు, 640 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు ఉన్నారు. పట్టణ స్థానిక సంస్థల్లో పురుషుల కంటే మహిళా ఓటర్లే అధికంగా ఉండటం గమనార్హం. నిజామాబాద్ కార్పొరేషన్‌లో అత్యధికంగా 3,48,051 మంది ఓటర్లు ఉండగా.. కొత్తగూడెం కార్పొరేషన్‌లో అత్యల్పంగా 1,34,775 మంది ఓటర్లు ఉన్నారు. ఆదిలాబాద్ మున్సిపాలిటీలో అత్యధికంగా 1,43,655 మంది ఓటర్లు ఉండగా.. అమరచింత మున్సిపాలిటీలో అత్యల్పంగా 9,147 మంది ఓటర్లు ఉన్నారు. రాష్ట్రంలో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల కోసం పురపాలకశాఖ కసరత్తు ముమ్మరం చేసింది. రిజర్వేషన్లు ఖరారైన తర్వాత నోటిఫికేషన్ విడుదల కానుంది.

# 18న మేడారంలో కేబినేట్ భేటీ ?

19న మేడారం పనులకు సిఎం ప్రారంభోత్సవాలు

19న రాత్రికి దావోస్ వెళ్లనున్న రేవంత్

హైదరాబాద్,జనవరి 13 నీలగిరి వార్త

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఈ నెల 18న ములుగు జిల్లా మేడారంలో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది. రాజదాని వెలుపల కేబినేట్ భేటీ జరపాలని నిర్ణయించడం ఇటీవల ఇదే ప్రథమం. అయితే సిఎం షెడ్యూల్ కారణంగా అక్కడ నిర్వహించేందుకు నిర్ణయించినట్లు సమాచారం. దీనిపై అధికారికంగా సమాచారం తెలియాల్సి ఉంది. 'సమ్మక్క సారలమ్మ మేడారం మహాజాతర' ఈ నెల 28న ప్రారంభం కానుండడంతో.. సంప్రదాయానికి భిన్నంగా ఈసారి మేడారంలో క్యాబినెట్ భేటీ నిర్వహించనున్నట్లు సమాచారం. 18న ఉదయం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పలు అభివృద్ధి పనులకు సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపనలు చేస్తారు. అక్కడే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొంటారు. అనంతరం సీపీఐ వంద సంవత్సరాల వేడుకకు హాజరవుతారు. అదే రోజు సాయంత్రానికి ముఖ్యమంత్రి సహా మంత్రివర్గం మేడారం చేరుకుంటుంది. 5 గంటల తర్వాత క్యాబినెట్ సమావేశమయ్యే అవకాశాలున్నాయి. 19న ఉదయం అమ్మవార్ల నూతన ప్రాంగణ ప్రారంభోత్సవం, దర్శనం అనంతరం ముఖ్యమంత్రి హైదరాబాద్‌కు తిరుగు పయనమవుతారు. అదే రోజు రాత్రి దావోస్‌కు వెళ్తారు. 18న మేడారంలో నిర్వహించాలని యోచిస్తున్న మంత్రివర్గ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించనున్నారు. ముఖ్యంగా త్వరలో పురపాలక నేపథ్యంలో పట్టణాభివృద్ధి పథకాలపై చర్చించే అవకాశముంది.

# టిటిఎస్ అంతర్గాంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు





- సర్పంచ్ ఆంగోత్ రవి కుమార్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహణ.
- ముఖ్య అతిథులుగా తహశీల్దార్ తూము రవీందర్ పటేల్, ఎంపీడీఓ తిరుపతి.
- విజేతలకు బహుమతుల ప్రదానం.

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: జనవరి 13 :**

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం టి.టి.ఎస్. గ్రామంలో సర్పంచ్ ఆంగోత్ రవి కుమార్ నాయక్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ తెలుగు సంప్రదాయాలను ప్రతిబింబించేలా జరిగిన ఈ కార్యక్రమానికి మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై, రంగు రంగుల ముగ్గులతో గ్రామాన్ని కళకళలాడించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అంతర్గాం తహశీల్దార్ తూము రవీందర్ పటేల్, మండల ప్రజా పరిషత్ అధికారి తిరుపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆంగోత్ రవి కుమార్ నాయక్ మాట్లాడుతూ, కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ కలిసి జరుపుకునే పండుగల్లో సంక్రాంతి ముఖ్యమైనదని, మహిళల ప్రతిభను వెలికి తీసే ఉద్దేశంతో ముగ్గుల పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. మహిళలు ఉత్సాహంగా పాల్గొని తమ కళా నైపుణ్యాన్ని ప్రదర్శించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలకు బహుమతులను అంతర్గాం తహశీల్దార్ తూము రవీందర్ పటేల్, మండల ప్రజాపరిషత్ అధికారి తిరుపతి, ఎంపీఓ బైరి వేణుమాధవ్, ఏపీఎం సదానందం చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో టి.టి.ఎస్. అంతర్గాం గ్రామ సర్పంచ్ ఆంగోత్ రవి కుమార్ నాయక్, ఉప సర్పంచ్ ఉషా, వార్డు సభ్యులు, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు, రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్, అబ్దుల్ కలాం ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు తూము రవీందర్ పటేల్, మండల ప్రజాపరిషత్ అధికారి తిరుపతి, ఎంపీఓ బైరి వేణుమాధవ్, ఏపీఎం సదానందం, సీసీ సతీష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉరిమెట్ల రాజలింగం, పెండ్యాల మహేష్, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఐవిఎఫ్ కామారెడ్డి జిల్లా నూతన కమిటీ ప్రమాణస్వీకారం

- ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఐవీఎఫ్ జాతీయ సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్
- రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్త

**ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త...**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని లక్ష్మీదేవి గార్డెన్స్ లో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ కామారెడ్డి జిల్లా నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ ఆర్యవైశ్యుల అభ్యున్నతి కోసం ఐవిఎఫ్ నిరంతరం పాటుపడుతుందని వైశ్యుల కోసమే కాకుండా, సమాజ హితం కోసం ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఎర్రం చంద్రశేఖర్, దొంతి సుధాకర్, కస్వ వెంకటేష్ లను కామారెడ్డి జిల్లా ఐ.వి.ఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శికోశాధికారులుగా ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. ఐవిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా చిలువేరి మారుతికి అవకాశం కల్పించడం జరిగిందని తెలియజేశారు, అధిక సంఖ్యలో సంఖ్యలో ఆర్యవైశ్యులు ఐవిఎఫ్ లో బాధ్యతలు చేపట్టడం ఎంతో అభినందనీయమని అన్నారు. దేశవ్యాప్తంగా ఐవిఎఫ్ ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుందని ప్రిలిమ్స్ పాస్ అయిన వైశ్య అభ్యర్థులకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం, రక్తదానం, అన్నదానం, పేదలకు ఆర్థిక సహకారం, ఆడపిల్లల పెళ్ళిళ్లకు పుస్తె మెట్టల పంపిణీ, పేద విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేయడం వంటి ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని కామారెడ్డి జిల్లాలో రానున్న రోజుల్లో ఐవిఎఫ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను విస్తృతం చేస్తామని అన్నారు కామారెడ్డి జిల్లా మహిళా విభాగం అధ్యక్ష ప్రధాన కార్యదర్శి కోశాధికారులుగా బుక్క రజని, చిలువేరి శ్రీదేవి, గజవాడ అన్నపూర్ణ, యువజన విభాగం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి కోశాధికారులుగా ఎర్రం ఈశ్వర్, కౌడ ప్రవీణ్, దొంతి నిఖిల్, జిల్లా ఆధ్యాత్మిక కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోశాధికారులుగా ఎల్లంకి సుదర్శన్ ఎర్రం విజయ్ కుమార్ పదిర కాశీనాథం, ఉపాధ్యక్షులు, సంయుక్త కార్యదర్శి, యువజన విభాగం మహిళా విభాగం కమిటీలు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐ వి ఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పబ్బ చంద్రశేఖర్, కోశాధికారి కొడిపాక నారాయణ, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు కట్ట రవికుమార్, ప్రధాన కార్యదర్శి రొంపల్లి సంతోష్, కోశాధికారి నరేష్, మహిళా విభాగం నాయకురాలు ఉప్పల స్వప్న, చందా భాగ్యలక్ష్మి, లంకెలపల్లి మంజుల, రాష్ట్ర నాయకులు కటకం శ్రీనివాస్, చింతల రజనీకాంత్, సంబు పాండయ్య, ఉప్పల నర్సింలు, నేత శ్రీనివాస్ లు, రామకృష్ణ, యువజన విభాగం రాష్ట్ర నాయకులు పాల్గొనడం జరిగింది.







# కామారెడ్డిలో 80 లక్షల అభివృద్ధి పనులు ప్రారంభించిన షబ్బీర్ అలీ

- మున్సిపల్ జెండా కాంగ్రెస్ పార్టీ ఎగరవేయాలి...
- వార్డ్ వార్డ్ కు పనులు ప్రారంభిస్తున్న షబ్బీర్ అలీ...
- కామారెడ్డి అభివృద్ధి నా లక్ష్యం....

**ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త....**

కామారెడ్డి ప్రగతి పథంలో కాంగ్రెస్ ముద్ర రూ. 80 లక్షలతో అభివృద్ధి పనులకు షబ్బీర్ అలీ శంకుస్థాపన. పట్టణంలోని 20, 21, 22, 23 వార్డుల్లో అభివృద్ధి పనుల జాతర మొదలైంది. సుమారు 80 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించ తలపెట్టిన సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలు మరియు ఇతర అభివృద్ధి పనులకు ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ ఘనంగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో షబ్బీర్ అలీ మాట్లాడతూ ఈ నాలుగు వార్డుల్లో 80 లక్షల రూపాయలతో పనులను ప్రారంభించుకోవడం నాకు ఎంతో సంతోషాన్నిస్తోంది. ఇది కేవలం ప్రారంభం మాత్రమే. కామారెడ్డి పట్టణాన్నిఆదర్శవంతమైన నగరంగా తీర్చిదిద్దడమే మన కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. మేము మాటలు చెప్పేవాళ్లం కాదు. పనులు చేసి చూపేవాళ్లంగత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన గల్లీలను ఇప్పుడు ప్రగతి బాట పట్టిస్తున్నాం. బురద రోడ్లు పోయి సిమెంట్ రోడ్లు వస్తున్నాయి, మురికి నీటి సమస్య పోయి పక్కా డ్రైనేజీలు వస్తున్నాయి. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా మన ప్రభుత్వం ముందుకు సాగుతోంది.

**కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని గమనించండి:**

మౌలిక సదుపాయాలు: ప్రతి గల్లీలో వెలుగులు నింపేందుకు, రహదారుల నిర్మాణానికి నిధుల వరద పారిస్తున్నాం. ఇచ్చిన హామీ ప్రకారం ఇందిరమ్మ రాజ్యం తెచ్చాం. ఉచిత విద్యుత్, గ్యాస్ సబ్సిడీ, రైతు భరోసా వంటి పథకాలతో ప్రతి ఇల్లు లబ్ది పొందుతోంది. అధికారుల చుట్టూ తిరిగే పని లేకుండా, మీ సమస్యలను మీ వద్దకే వచ్చిపరిష్కరించే 'ప్రజా పాలన'ను సాగిస్తున్నాం. మున్సిపల్ ఎన్నికల్లో మన గెలుపు కామారెడ్డి మలుపురాబోయే మున్సిపల్ ఎన్నికలు మన పట్టణ భవిష్యత్తును నిర్ణయించేవి. కాంగ్రెస్ పార్టీకి మీరు ఇచ్చే ప్రతి ఓటు, కామారెడ్డి అభివృద్ధికి వేసే పునాది. మనం చేస్తున్న ఈ అభివృద్ధిని, మన నిబద్ధతను చూసి, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాను మున్సిపాలిటీపై ఎగురవేయాలని మిమ్మల్ని కోరుతున్నాను. అభివృద్ధి కొనసాగాలంటే అండగా కాంగ్రెస్ ఉండాలిప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లండి, మనం చేస్తున్న పనులను వివరించండి. మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే మన తదుపరి లక్ష్యం



# డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర ప్రభుత్వ విప్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మంగళవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి అంశాలపై ఉప ముఖ్యమంత్రితో విప్ చర్చించారు. నియోజకవర్గ పరిధిలోని మేడిపల్లి మండలం కాచారం గ్రామంలో 220 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విప్ కోరారు. అలాగే కథలాపూర్ మండల కేంద్రంలో నూతన సబ్‌స్టేషన్ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని ఉప ముఖ్యమంత్రికి వివరించారు. ఇటీవల రుద్రంగి మండల కేంద్రంలో నూతన 220 కేవీ సబ్‌స్టేషన్‌కు నిధులు మంజూరు చేసినందుకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు విప్ ఆది శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సబ్‌స్టేషన్‌కు సంబంధించిన భూ సేకరణ ప్రక్రియ పూర్తయ్యిందని, త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయని పేర్కొన్నారు. అలాగే నియోజకవర్గంలో ఇప్పటివరకు మంజూరు చేసిన అన్ని సబ్‌స్టేషన్ల పనులు వేగంగా జరుగుతున్నాయని విప్ ఉప ముఖ్యమంత్రికి తెలియజేశారు.



# కోనోకార్పస్ చెట్లను తొలగిస్తున్నట్లు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కీలక ప్రకటన

- వాటి స్థానంలో పండ్ల మొక్కలు, నీడనిచ్చే సంప్రదాయ వృక్షాలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ సుందరీకరణలో భాగంగా గతంలో నాటిన కోనోకార్పస్ చెట్లను పూర్తిగా తొలగించాలని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కీలక ప్రకటన చేశారు. మంగళవారం వేములవాడలో నిర్వహించిన అభివృద్ధి పనుల కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ చెట్లు ప్రజల ఆరోగ్యానికి తీవ్ర హాని కలిగిస్తున్నాయని, పర్యావరణానికి కూడా ఇవి ఏమాత్రం మేలు చేయవని అధికారులతో జరిపిన చర్చల అనంతరం నిర్ణయం తీసుకున్నట్లు అయన ప్రకటించారు. పట్టణాన్ని కోనోకార్పస్ రహితంగా మార్చి, వాటి స్థానంలో ప్రజలకు ఉపయోగపడే పండ్ల మొక్కలు, నీడనిచ్చే సంప్రదాయ వృక్షాలను త్వరలోనే నాటుతామని ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.







# కామారెడ్డిలో వైభవంగా శ్రీ సర్వదేవ పరంజ్యోతి భగవతికి ఆరోగ్య పూజ

**నీలగిరివార్త జిల్లాప్రతినిధి**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఉన్న శ్రీ సర్వదేవ పరంజ్యోతి భగవతి ఆలయంలో మంగళవారం పురస్కరించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. పూజా విశేషాలు అభిషేకం ఉదయం వేళలో అమ్మవారికి శాస్త్రోక్తంగా అభిషేక సేవలు నిర్వహించారు. ఆరోగ్య పూజ మధ్యాహ్నం 11:30 గంటలకు లోక కల్యాణార్థం, భక్తుల ఆరోగ్య ప్రాప్తి కోసం "ఆరోగ్య పూజ – మహానివేదన" కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో పూర్తి చేశారు. సామూహిక కుంకుమార్చన ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన మహిళా భక్తులందరితో సామూహిక కుంకుమార్చన చేయించారు. అన్నప్రసాద వితరణ పూజా కార్యక్రమాల అనంతరం సుమారు 300 మంది భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ సేవకులు, పట్టణ ప్రజలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఎర్రం విజయ్ గుప్తా పాల్గొన్నారు పరంజ్యోతి జిల్లా సమన్వయకర్త మరియు ఈ కార్యక్రమంలో ఐవీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్ గుప్తా అమ్మ భగవాన్ జిల్లా సమన్వయకర్తపాల్గొన్నారు.



# ఎమ్మెల్యే మదన్మోహన్ కి ధన్యవాదాలు తెలిపిన 2 వ వార్డ్ ప్రజలు

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

2 వ వార్డ్ పాత ప్రియా టాకీస్ ఏరియాలో మెయిన్ రోడ్ లో జరుగుతున్న పనులవల్ల వాటర్ పైప్ పగిలిపోయి తీవ్రనీటి ఎద్దడి ఏర్పడటం వల్ల ఈరోజు ఉదయం కాంగ్రెస్ నాయకులు మంచిర్యాల విద్యాసాగర్ గారు హైదరాబాదులోని ఎమ్మెల్యే స్వగృహంలోకలిసి సమస్యను వివరించడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సాయత్రం వరకు 2 వ వార్డ్ లో బోర్ వెయ్యాలని అధికారులను కాంట్రాక్టర్ ను ఆదేశించడంతో ఈరోజు సాయత్రం 2వ వార్డ్ లో బోర్ వెయ్యడం జరిగింది.పుష్కలంగా నీళ్లు రావడంతో కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేశారు, ఎమ్మెల్యే మదన్మోహన్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వినోద్గౌడ్, సుజిత్, నరేష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




# రోడ్డు భద్రత అందరి బాధ్యత

- ప్రమాదాలు నివారించడమే లక్ష్యం..

- పెద్దపల్లి డీసీపీ రామ్ రెడ్డి ...

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి : జనవరి 13 :**

రోడ్డు ప్రమాదాల వల్ల ప్రాణాలు ఎన్నో పోతున్నాయని వాటి వల్ల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని వాటి నివారణే లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుందని పెద్ద పల్లి డీసీపీ రామ్ రెడ్డి అన్నారు. మంగళ వారం పెద్దపల్లి రూరల్ ఎస్ ఐ మల్లేష్ ఆధ్వర్యంలో పెద్దబొంకూరు గ్రామంలో అరైవ్... అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి డీసీపీ రామ్ రెడ్డి, ఎసిపి జి .కృష్ణ హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ప్రమాదాల బారిన పడి నష్టపోయిన కుటుంబాల ఆర్థిక స్థితి, వారి బాధలను తెలుసుకున్నారు. అనంతరం డీసీపీ రామ్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు భద్రత వారోత్స వాల్లో భాగంగా ప్రమాదాల నివారణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, కారు డ్రైవ్ చేసేపుడు సీట్ బెల్ట్ వినియోగించాలన్నారు. వాహనాలు నడిపే వారి మద్యం సేవించారాదని అలా చేసిన వారి పై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. 18 ఏళ్ల వయసు నిండిన వారు మాత్రమే వాహనాలు నడపాలని, వారు కూడా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. అనంతరం గ్రామస్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ సీఐ అనిల్ కుమార్, పెద్దపల్లి రూరల్ ఎస్ ఐ మల్లేష్, గ్రామాల సర్పంచ్ లు కాల్వల తిరుపతి, రిబ్కా – సంతోష్, వార్డు సభ్యులు , ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.



# రాజన్న ఆలయ ప్రధాన అర్చకులు అప్పాల బీమా శంకర్ కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ప్రధాన అర్చకులుగా విధులు నిర్వహించిన అప్పాల భీమశంకర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబాన్ని మంగళవారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు వారి వెంట సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, మాజీ కౌన్సిలర్ లు నిమ్మశెట్టి విజయ్, గోలి మహేష్, మారం కుమార్, జోగిని శంకర్, నాయకులు అంజద్ పాషా, పైడి శ్రీనివాస్, మంత సందీప్, పెద్ది రాజు, శివ తదితరులు ఉన్నారు.





# ఉత్సాహంగా ప్రారంభమైన క్రికెట్ టోర్నమెంట్: క్రీడలు మానసిక ఉల్లాసానికి నిదర్శనం

**నీలగిరివార్త ఎల్లారెడ్డిప్రతినిధి**

నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంయువత క్రీడల్లో రాణించి శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని పలువురు ప్రముఖులు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంటును మంగళవారం ఏఎంసీ చైర్మన్ రజిత వెంకట్రాంరెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజారెడ్డి ఇతర అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు.

**క్రీడా స్ఫూర్తి చాటాలి:**

ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. క్రీడలు కేవలం వినోదం కోసమే కాకుండా, స్నేహభావం మరియు క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు దోహదపడతాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికితీసేందుకు ఇలాంటి టోర్నమెంట్లు వేదికలుగా నిలుస్తాయని వారు పేర్కొన్నారు.పాల్గొన్న ప్రముఖులుఈ కార్యక్రమంలో ఉన్నతాధికారులు మరియు ప్రజా ప్రతినిధులు పెద్ద

**సంఖ్యలో పాల్గొన్నారు:**

రెవెన్యూ పోలీస్ విభాగం ఎమ్మార్వో రాజేశ్వర్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఎస్సై (సబ్ ఇన్స్పెక్టర్) భార్గవ్ గౌడ్.



రాజకీయ ప్రముఖులు: మండల ప్రధాన కార్యదర్శి దివిటి కిష్టయ్య, రామచంద్రారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి.టోర్నమెంట్ ప్రారంభం సందర్భంగా క్రీడాకారులు ఉత్సాహంగా మైదానంలోకి దిగారు. నిర్వాహకులు క్రీడాకారులకు అన్ని సౌకర్యాలు కల్పించారు.

# రాష్ట్ర ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపిన సయ్యద్ గౌస్ మోహిద్దీన్

**మార్కాపురం జిల్లాజనవరి13నీలగిరి వార్తప్రతినిధి.**

రాష్ట్ర ప్రజలందరికీ భోగి, సంక్రాంతి, కనుమ పర్వదినాల శుభాకాంక్షలు అని వైసీపీ మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ తెలిపారు. మంగళవారం నాడు విడుదల చేసిన ప్రకటనలో ఆయన ఈ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో గత వైసీపీ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని కేంద్రంగా పెట్టుకుని పాలన సాగించిందని గుర్తు చేశారు. పేదల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి ఈ పండుగలు నిజమైన ఆనందాన్ని అందించాయని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రజలంతా భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను సుఖసంతోషాలతో, ఐక్యతతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. రైతులు, కార్మికులు, మహిళలు, యువత అందరి జీవితాల్లో ఈ పండుగలు కొత్త ఆశలు, కొత్త ఉత్సాహాన్ని నింపాలని కోరారు.అలాగే వైసీపీ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు ముఖ్యంగా మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి భోగి, సంక్రాంతి, కనుమ పండుగల శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజల పక్షాన పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

# మార్కాపురం జిల్లా ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఇంచార్జ్ ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్

**మార్కాపురం జిల్లాజనవరి 13 నీలగిరి వార్తప్రతినిధి.**



మార్కాపురం జిల్లా ప్రజలందరికీ, జిల్లా పోలీస్ సిబ్బందికి సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు అని జిల్లా ఇంచార్జ్ ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్,తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం నాడు ఆయన ఒక సందేశాన్ని విడుదల చేశారు.ఎస్పీ మాట్లాడుతూ, భోగి భోగభాగ్యాలను, సంక్రాంతి సుఖసంతోషాలను, కనుమ కమ్మని కనువిందులను ప్రతి కుటుంబానికి అందించాలని ఆకాంక్షించారు. సంక్రాంతి పండుగను సుహృద్భావ వాతావరణంలో, తెలుగు సంస్కృతి సాంప్రదాయాల మేళవింపుతో కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల మధ్య ఆనందంగా జరుపుకోవాలని సూచించారు.ఈ సంక్రాంతి పండుగ జిల్లా ప్రజలందరి జీవితాల్లో నూతన క్రాంతులను, శాంతి సౌభాగ్యాలను, సంతోషాలను నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.

# సంక్రాంతి పండుగతో ప్రతి ఇంట్లో సిరులు వెల్లివిరియాలి ఇంచార్జి జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు

**మార్కాపురం జిల్లా జనవరి 13 నీలగిరి వార్త ప్రతినిధి**



సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని మార్కాపురం జిల్లా ప్రజలకు ఇంచార్జి జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పల్లెల పండుగగా సంక్రాంతి ప్రత్యేక గుర్తింపు పొందిందని ఆయన పేర్కొన్నారు.బంధుమిత్రులను కలుసుకుని ఆనందాన్ని పంచుకునే పండుగగా, కనువిందులతో కుటుంబ సభ్యుల మధ్య అనుబంధాలను మరింత బలోపేతం చేసే వేడుకగా సంక్రాంతి నిలుస్తుందన్నారు. రైతులకు పంటలు చేతికి వచ్చే శుభకాలమిది కావడంతో, వారి శ్రమకు ఫలితం దక్కే ఆనందకర సందర్భమని తెలిపారు.సంక్రాంతి పండుగతో జిల్లాలోని ప్రతి ఇంట్లో సుఖసంతోషాలు, సిరిసంపదలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో మార్కాపురం జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిపేందుకు ప్రజలు, అధికారులు సమిష్టిగా కృషి చేయాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు పిలుపునిచ్చారు.

# సిఎం రేవంత్‌పై వ్యాఖ్యలపై నొచ్చుకున్న తలసాని

- ఆవేశంతో చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నా

- సికింద్రాబాద్‌పై రాజీలేని పోరాటం చేస్తాం

- ఈ నెల 17న శాంతి ర్యాలీ చేపడున్నట్లు తలసాని ప్రకటన

**హైదరాబాద్,జనవరి 13 నీలగిరి వార్త ప్రతినిధి**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశించి మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారడంతో. దీనిపై తలసాని స్పందిస్తూ.. సీఎం రేవంత్ రెడ్డిపై తాను చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకుంటున్నట్లు తెలిపారు. మంగళవారం నాడు తలసాని మాట్లాడుతూ.. 'సికింద్రాబాద్‌ను ముక్కలు ముక్కలుగా చేస్తే ముక్కలుగా చేస్తా' అనే మాటల్లో ఆవేశం తప్ప వేరే ఉద్దేశం లేదని స్పష్టం చేశారు. రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉన్నవారంటే తనకు గౌరవం ఉందని ఆయన తెలిపారు. తమ ప్రాంతాన్ని కాపాడుకోవడం తప్ప వేరే ఉద్దేశం లేదని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తెలుసుకోవాలని సూచించారు. 220ఏళ్ల చరిత్ర గల సికింద్రాబాద్ ఇమేజ్‌ను దెబ్బతీసే కుట్రలు చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. సికింద్రాబాద్ అస్తిత్వాన్ని కాపాడుకోవడం కోసం పోరాటం చేస్తున్నామని వివరించారు. సికింద్రాబాద్‌ను ప్రత్యేక కార్పొరేషన్‌గా ప్రకటించి తీరాల్సిందేనని మాజీ మంత్రి డిమాండ్ చేశారు. ఈ అంశంపై నిరసనగా ఈ నెల 17న భారీ శాంతి ర్యాలీ నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ ర్యాలీ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి ప్రారంభమై క్లాక్ టవర్, ప్యాట్నీ, ప్యారడైజ్ మీదుగా ఎంజీ రోడ్‌లోని గాంధీ విగ్రహం వరకు సాగుతుందని వెల్లడించారు. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి సికింద్రాబాద్ ప్రత్యేక కార్పొరేషన్ ప్రకటన సాధించేందుకు ఈ ర్యాలీ నిర్వహించనున్నట్లు తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు.సికింద్రాబాద్‌ను ముట్టుకోవడం లేదని సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్నారని.. కానీ సికింద్రాబాద్‌లోని పలు పోలీస్ స్టేషన్లు మల్కాజిగిరి జోన్లో కలిపింది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు తలసాని. అలాగే సికింద్రాబాద్ పరిధిలోని పలు డివిజన్‌లను మల్కాజిగిరి జోన్ పరిధిలోని బోయిన్ పల్లి సర్కిల్‌లో చేర్చారని ఆరోపించారు. సికింద్రాబాద్ జీహెచ్ఎంసీలోనే ఉందంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన తప్పుడు ప్రకటన ప్రజలను మభ్యపెట్టడానికే అంటూ విమర్శించారు.

# డ్రైవర్లు, క్లీనర్ల హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తా..!!

- యూనియన్ అధ్యక్షులు మొహమ్మద్ రషీద్..

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: జనవరి 13 :**

ఐఓసి డ్రైవర్లు, క్లీనర్ల గేట్ మీటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు మొహమ్మద్ రషీద్, జనరల్ సెక్రటరీ మొహమ్మద్ సలీం పాల్గొన్నారు.గత రెండు సంవత్సరాలుగా డ్రైవర్లు, క్లీనర్ల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసినందుకు గాను యూనియన్ అధ్యక్షులు మొహమ్మద్ రషీద్‌తో పాటు జనరల్ సెక్రటరీ మొహమ్మద్ సలీంను డ్రైవర్లు, క్లీనర్లు శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు మొహమ్మద్ రషీద్ మాట్లాడుతూ, డ్రైవర్లు, క్లీనర్ల సంక్షేమమే యూనియన్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. వారి హక్కులు, భద్రత, ఉద్యోగ భరోసా కోసం ఎప్పటికీ పోరాడుతామని స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారానికి యాజమాన్యంతో చర్చలు కొనసాగిస్తామని, కార్మికుల హక్కుల పరిరక్షణలో వెనుకడుగు వేయబోమని ఆయన భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు డ్రైవర్లు, క్లీనర్లు, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.




# సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ వేదికగా కైట్ ఫెస్టివల్

దాదాపు 19 దేశాల నుంచి కైట్ ఫ్లయర్స్ హాజరు

**హైదరాబాద్,జనవరి 13 నీలగిరి వార్త ప్రతినిధి**

కనువిందు చేసే కైట్లు, నోరూరించే స్వీట్లతో.. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ వేదికగా జరుగుతున్న ఇంటర్నేషనల్ స్వీట్స్ అండ్ కైట్స్ ఫెస్టివల్ మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమం నగర వాసులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. తెలంగాణా పర్యాటక శాఖ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోన్న ఈ గ్రాండ్ ఈవెంట్‌కు దాదాపు 19 దేశాల నుంచి కైట్ ఫ్లయర్స్ హాజరయ్యారు. ఇక దేశంలోని వివిధ నగరాలకు చెందిన దాదాపు 50 మంది నేషనల్ కైట్ ఫ్లయర్స్, జంట నగరాలతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన యువత సైతం భారీగా ఈ పంతగులు ఎగురవేసే కార్యక్రమానికి హాజరైంది. చిన్న స్థాయి నుంచి భారీ గాలి పటాలను పరేడ్ గ్రౌండ్స్ నుంచి ఎగురవేస్తున్నారు. థాయ్‌లాండ్, ఇండోనేషియా, ఆస్ట్రేలియా, నైజీరియా, కెనడా, జపాన్, ఫ్రాన్స్, ఇటలీ, రష్యా, స్విట్జర్లాండ్, మలేషియా తదితర దేశాలకు చెందిన కైట్స్‌తో స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఇవి ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటున్నాయి. మరోవైపు స్వీట్ ఫెస్టివల్‌లో భాగంగా 60 స్టాల్స్ ఏర్పాటు చేశారు. దాదాపు 200 మంది పోలీసులతో పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాటుచేశారు. కైట్ ఫెస్టివల్ మూడు రోజుల పాటు అంటే.. జనవరి 13 నుంచి 15 వ తేదీ వరకు జరగనుంది. ఉదయం 10:00 నుంచి రాత్రి 9:00 గంటల వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

# సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపం ముగ్గులు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి తెలుగు సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపం ముగ్గులని తాళ్లపూడి సొసైటీ అధ్యక్షులు నామ కొండబాబు అన్నారు సంక్రాంతి పండుగను పురస్కరించుకుని తాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామంలో సొసైటీ అధ్యక్షులు నామ వెంకట సుబ్బారావు (కొండబాబు) ఆధ్వర్యంలో సాయిస్ఫూర్తి హాస్పటల్ (తాళ్లపూడి), లక్ష్మీ వెంకటేశ్వర జ్యూయలర్స్( తాళ్లపూడి), యండపల్లి శేఖర్ వారి సహకారంతో సుబ్రహ్మణ్య స్వామి గుడి ఆవరణలో మంగళవారం ముగ్గుల పోటీలు ఘనంగా జరిగాయి. రంగురంగుల ముగ్గులతో ప్రాంతం పండుగ వాతావరణంతో కళకళలాడింది. ఈ ముగ్గుల పోటీలను మండల తాసిల్దార్ లక్ష్మీ లావణ్య, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, ఎస్సై రామకృష్ణ ,మండల వ్యవసాయ అధికారిణి రుచిత గ్రామపెద్దలు సందర్శించి పాల్గొన్న మహిళలను అభినందించారు. ఈ సందర్భంగా నామ కొండబాబు మాట్లాడుతూసంక్రాంతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ముగ్గుల పోటీల ద్వారా మహిళల్లోని కళాత్మకతను ప్రోత్సహించడంతో పాటు, ప్రజల్లో పండుగ ఉత్సాహాన్ని మరింత పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ఈ పోటీలలో మొదటి బహుమతి మేన్నీ గంగాభవాని 5000 రూ, ద్వితీయ బహుమ తిరుమలశెట్టి కృష్ణ సాయి 4000 రూపాయలకు విలువ గల వెండి బౌల్ తృతీయ నుదురుమటి వెంకటలక్ష్మి 2000రూపాయలు విలువగల ఫోటో ఫ్రేమ్ గెలుచుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఇలాంటి అవకాశం



కల్పించిన నిర్వాహకులకు మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా వేసిన రంగవల్లుల ముగ్గులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సంక్రాంతి తెలుగు ప్రజలకు అత్యంత ప్రాముఖ్యమైన పండుగ అని పేర్కొన్నారు. ధనుర్మాసంలో ప్రజలు ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకుంటారని, మహిళలు పిండి వంటలు చేస్తూ, పురుషులు, పిల్లలు వతంగులు ఎగురవేస్తూ సంబరాలు చేసుకుంటారని తెలిపారు. తెలుగు సంస్కృతి సంప్రదాయాలను కాపాడడంతో పాటు మహిళల్లో పోటీతత్వాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో ఈ ముగ్గుల పోటీలను నిర్వహించినట్లు చెప్పారు.

# వాత్సల్య ఓల్డ్ ఏజ్ హోమ్‌లో వృద్ధులకు అన్నదానం,దుప్పట్ల పంపిణీ

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : ఆసరా లేని వృద్ధులను ఒకచోట ఉంచి, వారి దైనందిన జీవితంలో ఎదురయ్యే కష్టాలను తమవంతుగా సేవలందిస్తూ దాతల సహకారంతో ఓల్డ్ ఏజ్ హోమ్ నడపడం అభినందనీయమని వారాహి సిల్క్స్ ఎండి డాక్టర్ మద్దుల విజయ అన్నారు. కొవ్వూరులోని వాత్సల్య ఓల్డ్ ఏజ్ హోమ్‌లో వృద్ధులతో నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో పాల్గొని ఆమె మాట్లాడారు. ఇలాంటి సేవా కార్యక్రమాలకు మరింత మంది ముందుకు వచ్చి తోడ్పాటు అందించాలన్నారు.ఈ సందర్భంగా సంకీర్త్ మద్దుల ఆర్థిక సహాయంతో రెండు పెద్ద స్టీల్ హాట్ బాక్సులు, ఒక టేబుల్ టాప్ వెట్ గ్రైండర్‌ను ఆశ్రమ నిర్వాహకులకు అందజేశారు. అలాగే ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలని కోరుతూ దుద్దుపూడి బుజ్జి ఆర్థిక సహకారంతో 150 మందికి దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఘనంగా జరిగిన సంక్రాంతి వేడుకల్లో వృద్ధులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం ఆశ్రమ నిర్వాహకులు టి. గౌరీ శాంతి, టి. రవికుమార్ ఆధ్వర్యంలో 200 మందికి భోజన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దుల సత్యనారాయణ, బూరుగుపల్లి వెంకటేశ్వరరావు, పెరుమళ్ళ ఉమా, సత్యవరపు శేఖర్, దేవత ప్రసాద్, పోకల మల్లిబాబు, మద్దుల విజయలక్ష్మి, బూరుగుపల్లి కమల, ఉష మేడం, బొమ్మా శౌర్య, మద్దులసాయి సంజీత్ తదితరులు పాల్గొన్నారు.




# గోష్పాద క్షేత్రాన్ని పరిశీలించిన దేవాదాయ శాఖ కమిషనర్





**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు2027పుష్కరాలునేపథ్యంలో గోష్పాద క్షేత్రంలోని ఆలయాల పునఃనిర్మాణము మరియు అభివృద్ధి చేయుటకు అధికారుల బృందంతో కలిసి స్థానిక ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ కె .రామచంద్ర మోహన్ మాట్లాడుతూ కొవ్వూరు గోదావరి పరివాహక ప్రాంతంలోని ఐదు కిలోమీటర్ల పరిధిలో ఉన్న దేవాలయాలను అభివృద్ధి చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. పవిత్ర గోష్పాద క్షేత్రంలోని శ్రీ బాల త్రిపుర సుందరి సమేత సుందరేశ్వర స్వామి ఆలయం గోదావరి పుష్కరాల సమయంలో రోజుకు లక్ష మంది భక్తులు దర్శించుకునే విధంగా పునః నిర్మాణం చేయుటకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు సుందరేశ్వర స్వామి గుడి అభివృద్ధికి నిధులు పెంచాలని కోరాటంతో కమిషనర్ దేవాలయ పున నిర్మాణానికి కావలసిన పూర్తి నిధులు కేటాయిస్తామని తెలిపారు. ఘాట్లు అభివృద్ధికి ఇంజనీరింగ్ సిబ్బంది ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని పుష్కరాల సమయానికల్లా పూర్తి చేసే విధంగా కార్యచరణ చేస్తున్నామని తెలిపారు. ఆలయాల పునః నిర్మాణాలు, అభివృద్ధికి కావలసిన సాంకేతికత శాస్త్రీయతకు నిపుణుల సలహాలు సూచనలు కూడా పరిగణలో తీసుకుంటామని తెలిపారు. ఎమ్మెల్యే వేంకటేశ్వర రావు మాట్లాడుతూ పుష్కరాలకు అభివృద్ధి పనులకు 22 కోట్ల రూపాయల అంచనాలతో ఇప్పటికే ప్రభుత్వానికి అందజేయడం జరిగిందన్నారు. దేవాదాయ శాఖ చీఫ్ ఇంజనీర్ జి. శేఖర్, డిప్యూటీ తపతి - జి. శ్రీనివాసచారి, దిసభ్య సభ్యులు కంఠ మణి రామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్మన్ సూరపనేని చిన్ని, అర్బన్ బ్యాంక్ చైర్మన్ మద్దిపట్ల శివరామకృష్ణ, సీనియర్ తెలుగుదేశం నాయకులుసూర్యదేవర రంజిత్ కుమార్ కొవ్వూరు పట్టణ టిడిపి అధ్యక్షులు అర్జిల్లీ రామకృష్ణ అధికారులు పాల్గొన్నారు.

# లైన్ మ్యాన్ కృష్ణ కాంత్ పై తప్పుడు ప్రచారం చేసినందుకు నన్ను మన్నించండి

**ఎమ్మిగనూరు జనవరి13-01-2026**

జిల్లా ఎమ్మిగనూరు మండలం కడివెళ్ళ గ్రామంలో పని చేస్తున్న లైన్ మ్యాన్ కృష్ణ కాంత్ పై తప్పుడు ప్రచారం చేసినందుకు నన్ను మన్నించండి అంటూ కడివెళ్ళ రైతు బోయ.మద్దిలేటి అన్నారు. ప్రజా సంఘాల నాయకులతో కలిసి మంచి పని చేస్తున్న లైన్ మ్యాన్ కృష్ణ కాంత్ పై తప్పుడు ఆరోపణలు చేసి, తప్పుడు వార్తలు పెట్టించినందుకు నన్ను మన్నించండి అంటూ బోయ.మద్దిలేటి తెలిపారు. మా లాంటి రైతులకు ఈయన చాలా సహాయం చేయడం జరిగింది. లైన్ మ్యాన్ కృష్ణ కాంత్ గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరికీ సహాయ, సహకారాలు అందించిన వ్యక్తి అని బోయ.మద్దిలేటి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కడివెళ్ళ హనుమంతు, గుడికల్. హనుమప్ప, రాగిమన్ దొడ్డి. క్రిష్టప్ప, లైన్ మ్యాన్ సీ. లక్ష్మీ కాంత్ తదితరులు పాల్గొన్నారు.




# కోడిపందాలకు భారీ బరులు ఏర్పాటు





**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి సంక్రాంతి ని సాంప్రదాయ బద్దంగా చేసుకోవాలని నాయకులు, అధికారులు ప్రభుత్వం ఎంత పిలుపు ఇచ్చినా, ఆ మూడు రోజులు కోడి బరిలోకి రావాలిసిందే. నాయకుల పౌరషాలు కు కోడి పందాలు ప్రతీకగా నిలవాల్సిందే. తాళ్లపూడి మండలంలో పలు గ్రామాలలో భారీ కోడిపందాలు బరులు ఏర్పాటు చేసిన పందెం రాయుళ్లు గుండాట లే కోడి పందాలుకు కొండంత అండ పౌరషాలకు ప్రతికగా చరిత్ర లో కోడి పందాలు జరిగిన దాఖలాలు వుండగా,ప్రస్తుతం జూద వ్యాపారంగా సంక్రాంతి కోడి.పందాలు మారాయి. గుండాట అనే జూదం లేకుంటే కోడి పందాల బరులు నిర్వహణ కు ఏ ఒక్కరు ముందుకు వచ్చే అవకాశం లేదన్నది జగమెరిగిన సత్యం. పందాల ప్రాంగణం లో ఒక్కక్క గుండాట బోర్డ్ ఏర్పాటు చేసుకునేందుకు రోజుకి 50 వేల నుంచి లక్షకు పైగానే పలికింది. ఈ జూదం కానీ, ఇతర వ్యవహారాలు లేకుంటే కోడిపందాలు లేనట్లే. గుండాట బోర్డులు ఎన్ని ఉంటే అంత లాభం. ఆ మాదిరిగానే ఈ దఫా రేట్లు బాగా పలికాయని సమాచారం.

ఎమ్మెల్యే గారి తాలూకా ఈ దఫా కోడి పందాల నిర్వాహకులు కొత్త స్లోగన్ అమలులోకి తీసుకు వచ్చారు. కొడి పంధాల జరిగే బరుల పరిచయం క్రమంలో ఇతర అడ్డంకు లు లేకుండా మోటార్ సైకిళ్లపై దర్శనమిచ్చే విధంగా ఎమ్మెల్యే గారి తాలూకా అనే మాదిరి గా కోళ్ల బరులు కి కూడా ఎమ్మెల్యే గారి తాలూకా బరులుగా పిలుస్తున్నారు. ఇక ఎన్డీయే ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన దగ్గరనుంచి టీడీపీ జనసేన పార్టీలు తో పాటు తాజా గా బిజెపి ప్రతినిధులు కూడా తమకు గుర్తింపు రావాలన్న తపన తో ఈ ఏడాది బిజెపి కూడా నాయకులు కోళ్ల పందాల నిర్వహణ బరిలోకి తాజాగా సిద్ద మవుతున్నారు.

**ప్రత్యేకాకర్షణగా మోటార్ బైకులు**

తాళ్లపూడి మండలం లో ఉన్న అతి పెద్ద బరి గా గుర్తింపు లోకి వచ్చిన మలకపల్లి బరిలో భారీ నజరానాలు ప్రకటించారు. మొదటి, రెండవ రోజు మోటార్ బైకులు మూడవ రోజు కార్ బహుమతులు ప్రకటించారు. కాగా మండలం ఇదే అతి పెద్ద భరిగా నిలవనుంది. వచ్చిన ప్రజలు కూర్చుని చూసేందుకు వీలుగా ఏర్పాట్లు కూడా జరుగుతున్నాయి. తాళ్లపూడి మండలం లో ఏ నాయకునికి ఆ నాయకుడు పందాలు నిర్వహించ డాన్ని తమ పరువుకు సంభందించిన అంశం గా భావిస్తుంటారు. అందు కె కత్తులు లేని, జూదాలు లేని సాంప్రదాయ కోడి పందాలు కు ఆ మూడు రోజులు పరోక్షంగా అవకాశం కలిగిస్తుంటారు. ప్రజలు ఆనందం తో గడుపుతుంటారు.

# కోడిపందాలపై పోలీసులు నిఘా ఎస్సై

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

చాగల్లు మండలంలో కోడిపందాలు, పేకాట నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ నరేంద్ర అన్నారు చాగల్లు మండలం చాగల్లు ఆంజనేయ స్వామి గుడి సెంటర్ లో మంగళవారం కోడి పందాల పేకాట పై ప్రజలకు అవగాహన సమావేశం నిర్వహించారు. రానున్న సంక్రాంతి పండుగల సందర్భంగా చట్టవిరుద్ధమైన కోడి పందాలు పేకాట జరగకుండా ప్రజల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో ఈ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ ఎం. మెరికమ్మ మాట్లాడుతూ, కోడి పందాలు పూర్తిగా చట్టవిరుద్ధమని, పందెం బరులు ఏర్పాటు చేయడం నిషేధమని స్పష్టం చేశారు. సంక్రాంతి పండుగను ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా, సంప్రదాయ పద్ధతిలో, శాంతియుతంగా జరుపుకోవాలని గ్రామ ప్రజలను విజ్ఞప్తి చేశారు. చట్టాన్ని అతిక్రమించి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎస్సై నరేంద్ర మాట్లాడుతూ, కోడి పందాలు పేకాట నిర్వహించడం, నిర్వహణకు సహకరించడం, ప్రేక్షకులుగా పాల్గొనడం కూడా నేరమని తెలిపారు. చట్ట ఉల్లంఘనకు పాల్పడితే కేసులు నమోదు చేయడం, జరిమానాలు, జైలు శిక్షలు విధించే అవకాశం ఉందని న్యాయ పరమైన సూచనలు చేశారు. ప్రజలు చట్టాన్ని గౌరవించి పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, మండల రెవెన్యూ సిబ్బంది, గ్రామ సచివాలయ సిబ్బంది, పోలీసులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# ఐసీడీఎస్ కార్యాలయంలో ఘనంగా సంక్రాంతి వేడుకలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**



కొవ్వూరు : తెలుగు వారి తొలి పండుగ సంక్రాంతి అని, ఈ సంక్రాంతి ప్రతి ఇంట సిరులు కురవాలని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. కొవ్వూరు ఐసీడీఎస్ కార్యాలయంలో కొవ్వూరు సిడిపీవో నాగలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన సంక్రాతి సంబరాలులో ఎమ్మెల్యే వేంకటేశ్వరరావు మున్సిపల్ చైర్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి హాజరయ్యారు. ఈ సందర్భంగా బోగి మంటలను అంటించి సంక్రాంతి వేడుకలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ముగ్గులను పిండి వంటకాలను పరిశీలించారు. చిన్నారులను ఆశీర్వదించారు ఈ సందర్భంగా అంగన్వాడీ పోషకారం తో తయారు చేసిన పిండి వంటలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో , టుమెన్ కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ, నాయకులు మద్దిపట్ల శివరామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్మన్ సూరపని చిన్ని, సూర్యదేవర రంజిత్, మండల టీడీపీ అధ్యక్షులు బేతిన నారాయణ, కొప్పాక జవహర్, అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ పాల్గొన్నారు.